జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 05 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 89 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### కేరళను తాకిన నైరుతి రుతుపవనం

మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక

తిరువనంతపురం,జూన్4(ప్రజాజ్యోతి): ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే

మిగతా1 2లో..

### ఇండియా కూటమికి బీటలు

కూటమి సమావేశాన్ని బహిష్కరించిన డిఎంకె

హాజరు కాబోవడంలేదని ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే

మిగతా 2లో..

# భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్!

## వైరస్ అనుమానితుల గుర్తింపు!!

అప్రమత్తమైన కేంద్ర ఆరోగ్య శాఖ

ఎయిర్‌పోర్టుల్లో కఠిన తనిఖీలు

**అత్యవసర పరిస్థితిగా డబ్ల్యూహెచ్ఓ ప్రకటన**



న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా ఎబోలా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లోనూ వైరస్ కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్ లోని దుర్గ్ జిల్లాలో ఎబోలా వైరస్ అనుమానితులను గుర్తించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కాంగో, ఇథియోపియా, ఉగాండా దేశాల నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అభిజిత్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వ్యక్తుల ఆచూకీని గుర్తింపు, వారి పర్యవేక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. కేంద్ర సంస్థల నుంచి అందిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే, ఇప్పటివరకు వారిలో ఎవరికీ ఎబోలా సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపింది. ముందు జాగ్రత్త చర్యగా ఆ ముగ్గురు వ్యక్తులను గృహ నిర్బంధంలోనే వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు పేర్కొంది.ఇదిలా ఉండగా కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. మిగతా 2లో..



ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించేందుకు సీఎం రేవంత్ పాలమూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు, పంప్ హౌస్‌లను పరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నారాయణ పేట జిల్లా మక్తల్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కొడంగల్ - నారాయణపేట ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత బ్రిడ్జి కమ్ బ్యారేజీలు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి, మంత్రులు కాట్రావుపల్లిలో ఎత్తిపోతల పథకం, ప్రతిపాదిత బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ వీక్షించారు. సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు కూడా మక్తల్ చేరుకున్నారు.

# వేగం పెంచండి..

- కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు
- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పాలమూరు ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష
- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సీఎం
- ప్రాజెక్టుల స్థితిగుతలపై అధికారులతో ఆరా



నారాయణపేట,జూన్4(ప్రజాజ్యోతి): మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ÷ూష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. మిగతా 12లో..

## విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయి

మోదీ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

నీట్ విద్యార్థిని బలవన్మరణంపై రాహుల్



న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): నీట్ విద్యార్థిని బలవన్మరణంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేపదే జరుగుతున్న పేపర్ లీక్ వివాదాల వల్ల విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయని మండిపడ్డారు. మోదీ హయాంలో నాశనమైన విద్యా వ్యవస్థకు భారతదేశ యువతరం మూల్యం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే నీట్ అభ్యర్థిని నీట్ అక్రమాలపై మానసికంగా ఒత్తిడికి గురై నాగపూర్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు.ఆకాంక్ష డాక్టర్ అయ్యి సమాజానికి సేవ చేయాలని ఆశపడింది. ఓ సాధారణ రైతు అయిన మిగతా 2లో..

## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

మానవ అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు

కేంద్రానికి సుప్రీంకోర్టు పలు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ అపర్ణా భట్ చేసిన సూచనలను పరిశీలించింది. మానవ అక్రమ రవాణాను నిరోధించేలా సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు (ఎస్ఓపీ) లేవని ఆమె ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్స్ నియంత్రణ కోసం తీసుకొచ్చిన ఏఆర్‌టీ చట్టంలో అనేక మిగతా 2లో..

## ఇరాన్ యుద్ధంపై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

సైనిక చర్యలను నిలిపివేతకు ప్రతినిధుల సభ ఆమోదం

న్యూఢిల్లీ,జూన్4(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై కొనసాగుతున్న సైనిక చర్యల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి అమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రెజెంటేటివ్స్) మిగతా 2లో..

## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు

రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు

అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో మిగతా 2లో..

## 5, 6, 7 తేదీల్లో హైటెక్స్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన పోచంపల్లి 'ఇక్కత్' వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఈనెల 5,6,7 తేదీల్లో ప్రత్యేక వస్త్ర

మిగతా 2లో..

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి

ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ రాంచందర్ రావు



హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార

మిగతా 2లో..



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

ఆదిలాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం!

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడిక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పుసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్ధరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళుతోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివసిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.


## 5, 6, 7 తేదీల్లో హైటెక్స్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన

మొదటిపేజీ తరువాయి..

ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. పోచంపల్లి చేనేత కళాకారుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే లక్ష్యంతో జూన్ 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో 'ట్రెడ్ పోచంపల్లి' పేరిట వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచేందుకు ఏర్పాటు చేసే ఈ ఎగ్జిబిషన్ లో దాదాపు 100 పైగా స్టాల్స్, మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా కూడా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

మొదటిపేజీ తరువాయి..



నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నారుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రోటోకాల్ లేదని అపర్ణా భట్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా వైద్య ప్రమాణాలు, మౌలిక వసతులకే పరిమితమయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ సూచనలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. మున్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.

## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం



మొదటిపేజీ తరువాయి..

రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట-ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

## విద్యార్థుల కలలు చెదిరిపోతున్నాయి

మొదటిపేజీ తరువాయి..

ఆమె తండ్రి, కుమార్తె కలను నిజం చేయడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 3లక్షల అప్పు తీసుకున్నారు. నాగపూర్‌లో ఆమె శిక్షణ తరగతులకు వెళ్లేందుకు వీలుగా తండ్రి వంటవాడిగా ఉద్యోగం చేశారు. ఓ తండ్రిగా ఆయన చేయగలిగినదంతా చేశారు, కానీ నీట్ పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దయింది. పరీక్ష రద్దు కావటాన్ని తట్టుకోలేక ఆకాంక్ష బలవన్మరణానికి పాల్పడింది. ఆకాంక్ష మరణం కేవలం బలవన్మరణం కాదు, అది ప్రధాని మోదీ హయాంలో అవినీతి, కుప్పకూలిన విద్యావ్యవస్థ చేసిన ఘోర పాపం. ఇక ధర్మేంద్ర ప్రధాన్ విషయానికొస్తే? ఆయన ఈనాటికీ తన పదవిలో గట్టిగా పాతుకుపోయి ఉన్నారు. అవే పాత కమిటీలు, బదిలీలు, విచారణలు. సంస్కరణలు లేవు న్యాయం లేదన్నారు. ఇదిలా ఉండగా, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించాల్సిన నీట్ (యూజీ) 2026 పరీక్షను మే 12న రద్దు చేశారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ ఆరోపణలపై స్పందించిన ప్రతిపక్షాలు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. అయితే, నీట్ పరీక్షను తిరిగి జూన్ 21న మరోసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.మరోవైపు, ఈ వ్యవహారంలో సీబీఐ అధికారులు ఇప్పటివరకు 13 మందిని అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఐదుగురి నిందితులకు జూన్ 2 వరకు ఉన్న కస్టడీని 15 వరకు పొడిగిస్తూ మంగళవారం ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మంగీలాల్ ఖటిక్, వికాస్ బివాల్, దినేశ్ బివాల్, యశ్ యాదవ్, ధనుంజయ్ లోఖండేల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించాలని కోరుతూ సీబీఐ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ అజయ్ గుప్తా అంగీకరిస్తూ తీర్పును వెలువరించారు. మరోవైపు, నీట్ యూజీ పునఃపరీక్షకు చదువుకోవడానికి పుస్తకాలు కావాలని కోరుతూ, పేపర్ లీక్ నిందితుడు యశ్ యాదవ్ దాఖలు చేసిన దరఖాస్తును మంగళవారం రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు నిందితుడి తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

## భారత్‌లో ముగ్గురు ఎబోలా వైరస్!



మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా లేదా ఆ దేశాల మీదుగా వచ్చిన ప్రయాణికులు స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని సూచించింది. ఈ మేరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ మంగళవారం ఓ ప్రకటన చేసింది. భారత్‌లో ఇప్పటివరకు ఎబోలా కేసులు ఏవీ నిర్ధరణ కాలేదని క్లారిటీ ఇచ్చింది. ఎవరైనా గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశం నుంచి వచ్చినా, లేదా ఆ దేశం మీదుగా ప్రయాణించినా జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని చెప్పింది. వెంటనే ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని పేర్కొంది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని వివరించింది. ఈ సందర్భంగా అధికారుల సాయం కోసం 1075 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని వివరించింది.అంతేకాకుండా, భద్రత, ముందు జాగ్రత్త చర్యగా ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల కోసం అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కఠినమైన తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కఠిన తనిఖీలు చేపట్టారు. అలాగే సముద్ర ఓడరేవుల వద్ద కఠినమైన నిఘాను కొనసాగిస్తున్నారు. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలను అధిక ప్రమాదం ఉన్న దేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్, వైద్య పరీక్షలను తప్పనిసరి చేశారు. అంతేకాకుండా, ఎబోలా అనుమానిత కేసులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, ఆసుపత్రులను సిద్ధం చేశాయి. మరోవైపు కాంగో జాతీయ ప్రజారోగ్య సంస్థ నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటివరకు 363 ఎబోలా కేసులు నమోదయ్యాయి. బుండిబుగ్యో వైరస్ కారణంగా 62 మంది మరణించినట్లు వెల్లడించింది. వ్యాధి సోకిన వారిని కనుగొనడంలో కొంత మెరుగుదల కన్పించినట్లు అధికారులు చెప్పారు. ఉగాండాలో కూడా 15 కేసులు నిర్ధరణ కాగా, ఒకరు మరణించారు. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా కేసులు పెరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు అప్రమత్తమయ్యాయి. అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం

### కరీంనగర్, జనగామ, ములుగు జిల్లాలో మోస్తరు వానలు

### హైదరాబాద్ సహా పలుప్రాంతాల్లో చిరుజల్లులు

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): తెలంగాణలోని పలు జిల్లాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పుర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు హుజూరాబాద్‌లో ఓ మోస్తరు వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ములుగు జిల్లా మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. కాలనీలకు కాలనీలు నీట మునిగిన పరిస్థితి ఉంది. సుభాష్ నగర్, ఆదర్శనగర్ కాలనీలు జలమయం కావడంతో ఇళ్లలోకి వరద నీరు చేరింది. స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ సహాయక చర్యలు చేపట్టారు. ప్రొ÷-లకెయినర్ల సహాయంతో డ్రైనేజీలు క్లీన్ చేయించి వరద నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ నగరంలో కురిసిన భారీ వర్షానికి కట్టరాంపూర్ నాగన్న చౌరస్తా దగ్గర ఓ ఇంటి ప్రహరీ కూలింది. గోడతో పాటు పక్కనే ఉన్న భారీ వృక్షం కూడా నేలకొరిగింది. అటుగా నిలిపి ఉన్న కారుపై శిథిలాలు పడటంతో కారు స్వల్పంగా దెబ్బతిన్నది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భారీ ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలు పడుతున్న క్రమంలో.. పాత గోడలు, భారీ వృక్షాల దగ్గర జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షానికి పక్కనే ఉన్న డ్రైనేజీ పొంగి కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ప్రాంగణం అంతా జలమయమైంది. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్?లో పిడుగు పడింది. మొబైల్?తో వర్షాన్ని రికార్డ్ చేస్తుండగా స్థానికుడు పిడుగుపాటుతో ఉలిక్కిపడ్డాడు. అయితే.. గురువారం ఉదయం నుండి ఎండ దంచికొట్టినప్పటికీ మధ్యాహ్నం అయ్యేసరికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా మబ్బులు కమ్మేసి చిరుజల్లులు కురిశాయి. ఈ దెబ్బతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గిపోయి నగరం చల్లబడింది. వర్షం కురిసే సమయంలో రోడ్ల మీద ఉన్న వాహనదారులు చిరుజల్లులతో రిలీఫ్ అయ్యారు. అప్పటిదాకా ఎండలో ట్రాఫిక్ జామ్ లో విసిగిపోయిన జనం ఒక్కసారిగా కురిసిన చిరుజల్లులతో ఉపశమనం పొందారు. కరీంనగర్ జిల్లాలో కూడా వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు తిమ్మాపూర్, మనుకొండూరు, శంకరపట్నం, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురవగా... మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుండి విపరీతమైన ఎండ వేడితో అల్లాడిన జనం వర్షంతో ఉపశమనం పొందామని అంటున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది. నిజాంపేట మండల కేంద్రంలోని ఓ ఇంటిపై పిడుగు పడింది. అయితే.. పిడుగు పడిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

మొదటిపేజీ తరువాయి..

గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందుల య్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

## ఇండియా కూటమికి బీటలు

మొదటిపేజీ తరువాయి..

ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే - కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

## ఇరాన్ యుద్ధంపై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

గట్టి ఎదురుదెబ్బ ఇచ్చింది. కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగించరాదని స్పష్టం చేస్తూ డెమొక్రాట్లు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. సభలో జరిగిన ఓటింగ్‌లో 215 మంది సభ్యులు అనుకూలంగా, 208 మంది వ్యతిరేకంగా ఓటు వేయడంతో తీర్మానం ఆమోదం పొందింది. న్యూయార్క్‌కు చెందిన డెమొక్రాట్ నేత గ్రెగరీ మీక్స్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగబద్ధ బాధ్యతలను కాంగ్రెస్ నిర్వర్తిస్తోందని, కార్యనిర్వాహక వ్యవస్థపై నియంత్రణ, సమతుల్యతను కొనసాగించడం తమ బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. అనవసర, భారీ ఖర్చుతో కూడిన యుద్ధానికి వెంటనే ముగింపు పలకాలని ప్రతినిధులు డిమాండ్ చేశారు. అయితే, అధ్యక్షుడు ట్రంప్‌నకు చెందిన రిపబ్లికన్ పార్టీలోని కొందరు సభ్యులు కూడా తీర్మానానికి మద్దతు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. థామస్ మాసీ, బ్రియాన్ ఫిట్జ్‌పాట్రిక్, టామ్ బారెట్, వారెన్ డేవిడ్‌సన్ అనే నలుగురు రిపబ్లికన్ సభ్యులు పార్టీ నిర్ణయానికి భిన్నంగా ఓటు వేశారు. ఇటీవలి కాలంలో ట్రంప్ యుద్ధాధికారాలను పరిమితం చేయాలని డెమొక్రాట్లు చేస్తున్న ప్రయత్నాలకు రిపబ్లికన్ పార్టీలోని కొంతమంది సభ్యుల నుంచి కూడా మద్దతు పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి ఈ ఓటింగ్ మే 21న జరగాల్సి ఉంది. అయితే ఆ రోజు అధిక సంఖ్యలో సభ్యులు గైర్హాజరు కావడంతో అప్పుడు ఓటింగ్‌ను నిలిపివేశారు. ప్రస్తుతం ఆమోదం పొందిన వార్ పవర్స్ రిజల్యూషన్ ప్రకారం, కాంగ్రెస్ అధికారిక అనుమతి లేకుండా అమెరికా సైన్యాన్ని దీర్ఘకాలిక యుద్ధ చర్యల్లో కొనసాగించరాదు. ఈ తీర్మానం చట్టబద్ధంగా అమలులోకి రావాలంటే కాంగ్రెస్ రెండు సభల ఆమోదం అవసరం. అయితే ఇది అధ్యక్షుడి సంతకానికి పంపబడదని అమెరికా చట్ట ప్రక్రియలు చెబుతున్నాయి. తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ స్పందించారు. ప్రస్తుతం అధ్యక్షుడికి ఉన్న చర్చల స్వేచ్ఛను పరిమితం చేయడం ప్రమాదకరమని ఆయన అన్నారు. ఇరాన్ అంశంలో శాంతి ఒప్పందం దిశగా చర్చలు కొనసాగుతున్నాయని, ఈ తరుణంలో యుద్ధాధికారాలను తగ్గించడం అమెరికా చర్చల సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందని అభిప్రాయపడ్డారు. అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' లక్ష్యాలు ఇప్పటికే నెరవేరాయని, ప్రభుత్వం తన వ్యూహాత్మక లక్ష్యాలను సాధించిందని ఆయన పేర్కొన్నారు.ఇదే సమయంలో ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలపై పలు పర్యవేక్షణ సంస్థలు సంయుక్త విచారణ ప్రారంభించాయి. పెంటగాన్, విదేశాంగ శాఖ, యూఎస్ఎఐడీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయాలు ఈ దర్యాప్తులో పాల్గొంటున్నాయి.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోశెట్టిని పరామర్శించిన యూనియన్ నాయకులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి) :** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోశెట్టి ఇటీవల వాహన ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం యూనియన్ జిల్లా నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొందూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, సభ్యుడు డి.ఎస్. మధు పోశెట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి కోలుకుంటున్న పోశెట్టికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్యే - చొరవతో కుమారిలో తీరిన నీటి కష్టాలు





**నేరడిగొండ, 04 జూన్ (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామస్తుల విన్నపానికి తక్షణమే స్పందించిన బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అనిల్ జాదవ్ గ్రామంలో మూడు కొత్త బోర్లు వేయించారు. తమ నీటి కష్టాలను తీర్చినందుకు గాను కుమారి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని గ్రామస్తులు ఇటీవల ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి యుద్ధప్రాతిపదికన బోర్లు వేయించి నీటి సౌకర్యం కల్పించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, బీఆర్ఎస్ నాయకులు రెడ్ల కమలాకర్ రెడ్డి, వి.ఎన్. రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ అత్రం లక్ష్మణ్ వార్డు సభ్యులు జి. సంతోష్, బ్రహ్మయ్య, వడ్ల ఇస్తారి, మేర తిరుపతి, సిర్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసిసి కార్యదర్శి జన్మదిన వేడుకలు




**జన్నారం, జూన్ 4 (ప్రజాజ్యోతి) :** ఏఐసీసీ కార్యదర్శి సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం రోజున మంచిర్యాల జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ ముత్యం సతీష్, రాజ సెల్ మండల అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుమల్ల రమేష్, దాముఖ కరుణాకర్, మోసిన్ షా ఖాన్, లాకావత్ తిరుపతి, యాదగిరి కృష్ణారావు, చంద్రయ్య, ఎం.డి అజార్, దుమల్ల ప్రవీణ్, హేమంత్ చారి, గోపి సత్యనారాయణ, అయిలవేణి శ్రీనివాస్, రాజేశం, నారపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఎస్.ఐ ఉదయ్ కిరణ్**




**జన్నారం, జూన్ 4 (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో సైబర్ నేరాలు రోడ్డు భద్రత మత్తుపదార్థాలకు దూరం ఉండడం తదితర అంశాలపై ఎస్.ఐ ఉదయ్ కిరణ్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా గానీ, అపరిచితులు గానీ కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వాహనదారులు ధరించి డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు చెడు వ్యసనాలకు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు రాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్కయ్య, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉపసర్పంచ్ లింగయ్య, పశువైద్యాధికారి శ్రీకాంత్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం సేకరణ ప్రక్రియను జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు పురోగతి, మిగిలి ఉన్న ధాన్యం నిల్వలు, కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. తక్కువ పరిమాణంలో ధాన్యం మిగిలి ఉన్న కొనుగోలు కేంద్రాల్లో సేకరణను వేగవంతం చేసి, కొనుగోలు ప్రక్రియను పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల్లో అందుబాటులో ఉన్న లారీలు, హమాలీలను ధాన్యం నిల్వలు అధికంగా ఉన్న ఇతర కేంద్రాలకు తరలించి వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం సేకరణ, లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### భారత సైన్యంలో అగ్ని వీర్‌గా ఎంపికైన డోకే సాయికు

# ఘనంగా సన్మానించిన పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్



**జూన్ 3, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీంఆసిఫాబాద్ సిర్పూర్(టి) నియోజక వర్గం పెంచికల్‌పేట్ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన డోకే సాయి భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపిక కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అగ్నివీర్ గా ఎంపికైన డోకే సాయికు ఎస్సై అనిల్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత కష్టపడి చదివి, పట్టుదలతో లక్ష్యాలను సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం సాధ్యమేనని అన్నారు. పోతేపల్లి గ్రామం నుంచి రెండో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన డోకే సాయి విజయాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మరింత మంది యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, సురేష్, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ హరితకు సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ వినతి



**ఆసిఫాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి :** జిల్లాలో సమాచార హక్కు చట్టం–2005ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఆర్‌టీఐ జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.కొండగుర్ల కమలాకర్ కోరారు. బుధవారం జిల్లా కేం ద్రంలో సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హరితను మర్యాదపూర్వ కంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లా దుతూ.. గ్రామపంచాయతీ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 ప్రకారం శాఖాపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తు దారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్‌టీఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కోరారు. సొసైటీ ఆధ్వర్యంలో ఆర్‌టీఐ చట్టం, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్, సలహాదారు రామ్టెంకి కృష్ణ, కోశాధికారి గజ్జల తిరుపతి, మీడియా కన్వీనర్ తిరుపతి, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు రవిదాస్, కాగజ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మాదాసు నాగేష్, జిల్లా కమిటీ సభ్యుడు కుమ్మరి లింగయ్య, మండలాల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వీరాచారి, జాడి బాపురావు, దుర్గం భీమ్‌రావు, నైతం కిరణ్, హార్దిక్, సభ్యులు దామోదర్, సురేష్, సంతోష్, గగన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ సింగరేణి కార్మికులు, తెలంగాణ యువతను

# తప్పుదోవ పట్టించే రాజకీయాలను మానుకోవాలి

**– పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 4 జూన్(ప్రజాజ్యోతి) :** కేటీఆర్ సింగరేణి కార్మికులు, తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించే రాజకీయాలను మానుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు .తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను, ముఖ్యంగా సింగరేణి కార్మికులను, యువతను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, అదే సమయంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. ఆ కాలంలో సింగరేణి కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను అప్పటి పాలకులు ఎందుకు పరిష్కరించలేదని ఆయన ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, యువత ఉపాధి అవకాశాలపై అప్పటి ప్రభుత్వం సరైన స్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఉన్నప్పటికీ సింగరేణి సమస్యలపై గళమెత్తడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలకు, యువతకు సంబంధించి బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలి కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదని ఆయన హితవు పలికారు. సింగరేణి కార్మికుల హక్కులు, తెలంగాణ యువత భవిష్యత్తు విషయంలో ప్రతి రాజకీయ నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు.

# ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి







**– మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

**మంచిర్యాల, 4, జూన్ (ప్రజాజ్యోతి) :** పౌరులు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ కోరారు . 99 రోజుల ప్రజా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం మంచిర్యాల 11వ డివిజన్ సాయి కుంట రోడ్డులోని చిన్న పాఠశాలలో గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల ఏఎస్పీ ప్రకాష్, సీఐ ప్రమోద్ రావు, ఎస్సై తిరుపతి, వార్డు ఆఫీసర్ రాములు పాల్గొనగా , 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపల్ ఆటో ట్రాలీ చెత్త బండి వచ్చే సమయంలో తప్పనిసరిగా చెత్తను అందజేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్లపై పశువులను వదలకూడదని, అలా వదలడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, అలా ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రమోద్ రావు, ఎస్సై తిరుపతి, వార్డు ఆఫీసర్ రాములు, హౌసింగ్ బోర్డ్ ఏఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య రక్షణకు పీహెచ్‌సీ ముందడుగు





**మంచిర్యాలరూరల్, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుధాకర్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు 33 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించనున్నారు. రోజుకు 50 మంది మహిళలకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వడదెబ్బ నివారణ, అసంక్రమణ వ్యాధుల నియంత్రణ, బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## నిజాయితీని చాటుకుంటున్న ఆలయ ఉద్యోగులు..



**బాసర జూన్ 4 (ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి అభిషేకం సమయంలో ఒ భక్తురాలు తన కుటుంబంతో అమ్మవారి దర్శనానికి వచ్చారు. దీంతో ఆమె ఒక బంగారు కమ్మ చెవిపోగును పోగొట్టుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు రవి, శ్యామ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్, ఇన్స్పెక్టర్ సాయిలు సమాచారం తెలుసుకొని ఆలయ ప్రాంగణం నుండి వ్యాస మహర్షి ప్రధాన మెట్లమార్గం వరకు వెతికారు. అక్కడే పడి ఉండడంతో తిరిగి హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు వెంకట నాగలక్ష్మికి అప్పచెప్పి తమ నిజాయితీని చాటుకున్నారు. సుమారు బంగారు విలువ 1,30,000 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. విధుల పట్ల తమ నిజాయితీని చాటుకున్న ఉద్యోగులను భక్తులు అభినందించారు.

## అగ్ని వీరులను సన్మానించిన మాజీ ఎంపీపి రమణ రావు

**కుంటాల జూన్ 04 (ప్రజాజ్యోతి) :** యువత దేశ సేవలో పాల్గొనడం చాల సంతోషకరమణి మాజీ ఎంపిపి రమణ రావు అన్నారు, కుంటాల మండలంలోని పలు గ్రామాల కు చెందిన పలువురు యువకులు అగ్నివిర్ జవాన్ లుగా ఎంపికవ్వగా యువకులను జిల్లా సీనియర్ నాయకులు కుంటాల మాజీ ఎంపీపి జీవి రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు, ఓలా గ్రామానికి చెందిన కంబోలి నవదీప్ ఐఐటీలో సీట్ సాధించగా ఆయనను సైతం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కష్టం పడి చదువుతు కన్న తల్లి దండ్రుల. పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురాలవాలని అగ్నివీరులుగ ఉద్యోగలు పొందిన యువకులను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నేటి యువతకు అయన సూచించారు ఈ కార్యక్రమంలో కుంటాల మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు లింగురాం పటేల్, జక్కుల గజేందర్, హిమ్మత్ రావు పటేల్, బాజీరావు పటేల్, ఉప సర్పంచ్ భోగ రమణ, అశోక్, విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, సోమ శంకర్, బిజెపి నాయకులు, తాటి శివ క,ళ్యాణి గజేందర్ మాధవరావు, సంతోష్, పండరి, తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన - ఏఈఓ స్రవంతి



**నేరడిగొండ, జూన్ 04(ప్రజా జ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ) స్రవంతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఈఓ ప్రవీణ్, రాజేందర్‌లను ఆదేశించారు. త్వరలోనే వర్షాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, కేంద్రంలో ఉన్న జొన్న బస్తాలు తడిసిపోకుండా తక్షణమే లారీలను తెప్పించి గోదాములకు తరలించాలని సూచించారు. రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, కేంద్రానికి వచ్చిన ప్రతి జొన్న బస్తాను కొనుగోలు చేసి భద్రపరుస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్‌రెడ్డి, సిర్ల రమణయ్య, భోజన్న స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుసాపూర్‌లో 'ప్రజా పాలన' ముగింపు గ్రామసభ

**– పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ గంగారాం**

**– 'అమ్మ పేరు మీద ఒక మొక్క' కార్యక్రమంలో మొక్కలు నాటివేత**




**ఆసిఫాబాద్ జూన్ 5 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక ముగింపు సందర్భంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టేకం గంగారం మాట్లాడుతూ గ్రామ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చెత్త నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛమైన తాగునీటి అందుబాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యవసాయంలో సమతుల్య ఎరువుల వినియోగం, పంటల వైవిధ్యీకరణ ద్వారా అధిక దిగుబడులు సాధించాలని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం 'అమ్మ పేరు మీద ఒక మొక్క' (మా కోసం–ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీఓ మౌనిక, ఈజీఎస్ ఏపీవో బుచ్చన్న, పంచాయతీ కార్యదర్శి జాడి కవిత, సర్ఫ్ ఏపీఎం పుమా, సీసీ భీమ్‌రావ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మఖ్తల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం, బిఆర్ఎస్ నేతలు హౌస్ అరెస్ట్

-అక్రమ అరెస్టులతో ప్రజా సమస్యలపై ప్రశ్నించడం అడ్డుకోలేరు

: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మఖ్తల్ జూన్ 04 (స్వేచ్ఛ):
నారాయణపేట జిల్లా మక్తల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు గృహనిర్బంధం చేశారు. స్థానిక సీఐ రామ్‌లాల్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, వై. భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, యువ నాయకుల రామలింగం తదితరులను హౌస్ అరెస్ట్ చేశారు. మఖ్తల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మక్తల్–నారా



యణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులపై బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో గృహనిర్బంధం చేసినట్లు పోలీసులు తెలిపారు. పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించడాన్ని వ్యతిరేకిస్తూ, గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంలో ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యలను గృహనిర్బంధాలు, అరెస్టులతో అడ్డుకోలేరని,ఆయా ప్రాంతాల్లో ప్రతిపక్షాలను అరెస్టు చేస్తే తప్ప సీఎం పర్యటించలేని పరిస్థితి రావడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. గ్రావిటీ కెనాల్ ద్వారా కొడంగల్‌కు నీటిని తీసుకెళ్తే ఈ ప్రాంత ప్రజలకు లాభం చేకూరుతుందని, పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించడం వల్ల స్థానిక రైతులకు ప్రయోజనం ఉండదని చిట్టెం పేర్కొన్నారు. మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు తదితర ప్రాంతాల్లో కేవలం 17 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందే అవకాశం ఉందని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమంగా గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం-పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులు

గద్వాల జూన్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్,పంపుహౌస్ సందర్శనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పర్యటనను జిల్లా పోలీసు యంత్రాంగం విజయవంతం చేసిందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పశుసంవర్ధక,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి,కర్ణాటక మంత్రి



బోసరాజుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే కె.విజయుడు,రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సరిత,వాల్మీకి బోయ సహకార సంస్థ చైర్మన్ గట్టు తిమ్మప్ప పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా,పోలీసు శాఖ ఆధ్వర్యంలో 700 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.హెలిప్యాడ్,పంపుహౌస్,వీఐపీ మార్గాలు,పార్కింగ్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం,పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.పర్యటన మొత్తం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని పేర్కొన్నారు.

## ప్రమాదాలకు, దుర్గంధానికి నెలవుగా మారిన జాతీయ రహదారి 163

ఏటూరునాగారం, జూన్ 04, (సాక్ష్యం) :
తెలంగాణ, చత్తీస్ఘాడ్ రెండు రాష్ట్రాల సరిహద్దు మార్గం జాతీయ రహదారి 163 ను జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడంతో





దుర్గంధ వాతవరణానికి, ప్రమాదాలకు నెలవుగా మారింది. ఏటూరునాగారం జాతీయ రహదారి 163 గుండా చత్తీస్ఘడ్ రాష్ట్రానికి నిత్యం భారీ వాహనాల రాకపోకలతో పాటు ఇసుక లారీల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కారణంగా జాతీయ రహదారి అధికారులు రహదారి నిర్వహణ పనులలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఈ రహదారి గుండా ఎక్కడో ఓ చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారి పక్కనున్న చెట్లు పెరిగి వాహనాలకు ఇబ్బందికరంగా మారుతుంది. అంతేకాకుండా రహదారి విస్తరణ వరకు పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు పెరగడంతో వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. అంతేకాకుండా కొంత మంది వ్యాపారులతో పాటు ఫంక్షన హాల్ లలో శుభకార్యలు చేసుకున్న వారు వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లకు తరలించకుండా రహదారి పక్కన వేయడంతో దుర్గంధ వాతవరణం నెలకొంటుంది. ఇప్పటికైన జాతీయ రహదారి అధికారులు స్పందించి రహదారి పక్కనున్న చెట్లను తొలగించాలని, చెత్తా చెదారంతో దుర్గంధ వాతావరణం లేకుండా నిర్వహణ చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం డివిజన్ ప్రజలు కోరుచున్నారు.

# పాలమూరు సాగునీటి గోస తీర్చేందుకే నదులపై బ్యారేజీల నిర్మాణం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన: సీఎం రేవంత్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి కర్ణాటక మంత్రి బోసు రాజు నేరుగా మఖ్తల్ చేరుకోగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి ఇరిగేషన్ అధికారులు



వివరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మఖ్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ –1 పనులను మంత్రులతో కలిసి పరిశీలించారు. ప్యాకేజ్ –1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని దశాబ్దాలుగా పాలమూరు జిల్లాలో నలుగుతున్న సాగు తాగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, కృష్ణ భీమా నదులపై బ్యారేజీలు నిర్వహించడం వల్ల ఈ ప్రాంతంలో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఇకపై నా ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి ముంబై గోవాకు వలసలు వెళ్లే దరిద్రాన్ని రూపుమాపేందుకే కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి ఈ నదులపై బ్యారేజీలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ కుండా పనుల్లో వేగం పెంచాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సీఎం ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు,జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు,డాక్టర్ వాకిటి శ్రీహరి,కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక,రిగేషన్ కార్యదర్శి శ్రీదర్,చీఫ్ ఇంజనీరు ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ

- మంగంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం
- ప్రత్యేక గ్రామసభలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 4 (ప్రజాజ్యోతి):
మంగంపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. నని, మరో రూ.10 లక్షలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఇంటికి సోలార్ సదుపాయం కల్పించేందుకు సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ భూగర్భ జలాల పెరుగుదలకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండి బాలికలకు ఉన్నత






అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మంగంపల్లిని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని, గ్రామంలో పూరిగుడిసెలు లేకుండా పక్కా ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధికి తనవంతుగా రూ.10 లక్షలు కేటాయిస్తా విద్య అందించాలని సూచించారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీడీవో పరిణత, ఎస్సై జలంధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే వనపర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ప్రజల సహకారంతో వనపర్తికి ఆదర్శ గుర్తింపు తీసుకొస్తాం
- విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి భారీ నిధులు: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జూన్ 4 (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కర్రెమ్మగుడి వద్ద నిర్వహించిన 'ప్రజాపాలన–99 ప్రగతి ప్రణాళిక' వార్డు సభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఆస్తులు కూడగట్టుకోవడం తన లక్ష్యం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల భూములు, ప్రభుత్వ, దేవాదాయ, ట్రస్ట్ భూములను ఆక్రమించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని చెప్పారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు రూ.30.29 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఆరోగ్య బీమా పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 30 వేల కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని, జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.207 కోట్లతో




500 పడకల ఆసుపత్రి మంజూరైనట్లు చెప్పారు. ఐటీ టవర్, పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పట్టణంలో రూ.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, మరో రూ.30 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. త్వరలో మహిళలకు డీజిల్ బంక్ మంజూరు కానుందని, ఇప్పటికే 546 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్లాట్లు లేని పేదలకు వెయ్యి ప్లాట్లు మంజూరు చేసి, వాటిపై ఇళ్లు నిర్మించుకునేలా ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డెం దొడ్డి పంపుహౌస్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష - పర్యటన విజయవంతమైందన్న అధికారులు,ప్రజాప్రతినిధులు

గద్వాల జూన్ 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి పంపుహౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సందర్శించారు.గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ టి.శ్రీనివాసరావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు బొకేలు,మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం



జలాశయ సామర్థ్యాన్ని 11 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచాలన్న ప్రజాప్రతినిధులు,నీటిపారుదల శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ఆయన ఈ పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లాలో నీటి వనరుల సామర్థ్య పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి వివరించారు.గుడ్డెం దొడ్డి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచడం,ర్యాలంపాడు జలాశయంలో సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి నిల్వకు చర్యలు చేపట్టడం, మల్లమ్మకుంట భూసేకరణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సాయంత్రం గుడ్డెం ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో గుడ్డెం దొడ్డి పంపుహౌస్‌కు చేరుకుని,మంత్రులు ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీ పీ టి) ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తిరుగు ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మీడియా ప్రతినిధులకు ముఖ్యమంత్రి అభివాదం చేశారు.పలువురు అభిమానులు పుష్పగుచ్ఛాలు,శాలువాలు,జ్ఞాపికలను అందజేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి,అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి





ఉత్తమ్ కుమార్ రెడ్డి,పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి,కర్ణాటక మంత్రి బోసరాజు,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి సంస్థ చైర్మన్ గట్టు తిమ్మప్ప,గొర్రెలు,మేకల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సరిత,అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్,ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

- హెలిప్యాడ్, సభా ప్రాంగణాలు, రిజర్వాయర్ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- 1,406 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో విస్తృత బందోబస్తు

మహబూబ్‌నగర్, జూన్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించి జిల్లా పోలీసు శాఖ చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కరువేనా రిజర్వాయర్, ఉదండాపూర్ రిజర్వాయర్, జడ్చర్ల పట్టణంలోని పబ్లిక్ మీటింగ్ ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాల్లో





భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
జడ్చర్లలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రీఫింగ్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భద్రతా చర్యల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు విధుల్లో మొత్తం 1,406 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. వీరిలో 3 ఎస్పీలు, 3 అదనపు ఎస్పీలు, 16 డీఎస్పీలు, 43 సీఐలు/ఆర్ఐలు, 94 ఎస్ఐలు, 315 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 614 పోలీసు కానిస్టేబుళ్లు, 124 మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, 195 హోంగార్డులు ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బాలకోటి, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ స్టంట్లతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న యువకులపై ప్రత్యేక చర్యలు

- ప్రమాదకర విన్యాసాలపై కఠిన చర్యలు తప్పవు : టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్

మహబూబ్‌నగర్, జూన్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే విధంగా బైకులతో ప్రమాదకర




స్టంట్లు చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు ప్రచారం చేస్తున్న యువకులపై మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్‌లలో బైక్ స్టంట్ల వీడియోలను పోస్టు చేస్తున్న వారిని పోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీలు, సోషల్ మీడియా ఆధారాల ద్వారా ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్న యువకులను గుర్తించి అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ యేజాజుద్దీన్ మాట్లాడుతూ రోడ్లపై బైక్ స్టంట్లు చేయడం వల్ల స్టంట్లు చేసే వారితో పాటు సాధారణ ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. యువత రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం గమనించిన పక్షంలో వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకర స్టంట్లు, రీల్స్ లేదా వీడియోల రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

**ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు**

తుంగతుర్తి, జూన్ 4,(ప్రజా జ్యోతి): రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, ఏడీఏ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల




కేంద్రంలోని ది రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. 30 కేజీల బస్తా రూ.4,950 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.2,453కు అందిస్తున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ను తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో శేర్ల యాదగిరి, రైతులు మాధవరావు, దేవేందర్ రావు, కాసం మల్లయ్య, యూసుబ్, బిక్షం, లింగయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే చలివేంద్రం.. కుండలు లేవు, నీళ్లు లేవు

మునగాల జూన్ 04 (ప్రజాజ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ద్వారం ఎదురుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రస్తుతం పేరుకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, రోగులు, వారి సహాయకులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం.




చలివేంద్రంలో తాగునీటిని నిల్వ ఉంచేందుకు అవసరమైన కుండలు లేకపోవడంతో పాటు, నీటి సరఫరా కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు, వారి బంధువులు వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. ఎండ వేడిమి కారణంగా వారు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ, ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం మాత్రం నిరుపయోగంగా మారింది.

ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో చలివేంద్రంలో నిరంతరం చల్లటి తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి ఇలా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కుండలు ఏర్పాటు చేసి, తాగునీటి సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రం కేవలం ప్రదర్శనకే పరిమితమైందనే విమర్శలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఆశ్రిత కేఫ్ ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నగర ప్రజలకు అందుబాటులోకి ఆశ్రిత కేఫ్**

**32వ డివిజన్‌లో అస్రిత కేఫ్ ప్రారంభం**

నల్గొండ,టౌన్ జూన్ 4, (ప్రజా జ్యోతి ): నల్గొండ పట్టణ కేంద్రంలోని 32వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రిత కేఫ్ ను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గురువారం



ప్రారంభించారు. మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కేఫ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మేయర్, వ్యాపార సంస్థలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పట్టణంలో యువ పారిశ్రామికవేత్తలు కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కేఫ్ నిర్వాహకులు మేయర్‌కు స్వాగతం పలికి, ప్రారంభోత్సవానికి హాజరైనందుకు మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఫ్ ప్రారంభోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కయుం బేగ్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

"నీ జీవితమే నీకు టీచర్.
నీ జీవనగమనంలో అది నిరంతరం
పాఠాలు నేర్పుతూనే ఉంటుంది!"

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభే వేదిక

**ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**

మునగాల, జూన్ 04 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండలం బరాకతిగూడెం గ్రామంలో గురువారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, వర్షాకాల సన్నద్ధత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ–మన సంరక్షణ కార్యక్రమం, మొక్కల పెంపకం–వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదల నిర్వహణ మరియు భద్రత వంటి అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం,



తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు పేర్కొన్నారు. జల సంరక్షణ–మన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా నీటి వనరుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం, చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని వివరించారు. అలాగే వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బీఎల్‌వోలు ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలని తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, సహాయక చర్యలు, భద్రతా సూచనలపై కూడా సమావేశంలో చర్చించారు. గ్రామంలో ఏ సమస్య ఎదురైనా వెంటనే గ్రామ పంచాయతీ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, గ్రామ సర్పంచ్, డీఈఈ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్, ఏఈఓ, బీఎల్‌వోలు, ఏఎన్ఎంలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల సమర్థ అమలుకు గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తాయని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎండలోనూ సేవలందిస్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు

**గ్రామీణాభివృద్ధికి అండగా నిలుస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది**

మునగాల జూన్ 04 (ప్రజాజ్యోతి): వేసవికాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయి. మండే ఎండలను లెక్కచేయకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పనులు సజావుగా కొనసాగేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం శ్రమించే వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ముందుంటారు. కార్మికులకు పని కల్పించడం నుంచి పనుల పర్యవేక్షణ వరకు అనేక బాధ్యతలను నిర్వహిస్తూ గ్రామీణాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద చెరువుల పూడికతీత, కాలువల నిర్మాణం, మొక్కల సంరక్షణ, మట్టి పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. ఈ పనులు సమయానికి పూర్తయ్యేలా ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతిరోజూ పనిస్థలాలను సందర్శిస్తారు. కార్మికుల హాజరు నమోదు, పనుల కొలతలు, నాణ్యత పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. తాగునీరు, నీడ సౌకర్యాలు, ప్రథమ చికిత్స వంటి ఏర్పాట్లు ఉన్నాయో లేదో ఫీల్డ్ అసిస్టెంట్లు పరిశీలిస్తారు. వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తకుండా కార్మికులకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచిస్తారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ కార్మికులు, అధికారులు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు పరిపాలనా బాధ్యతలు, మరోవైపు ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ పథకం విజయవంతానికి తోడ్పడుతు



న్నారు. ఎండలు మండుతున్నా, వర్షాలు కురుస్తున్నా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిజమైన క్షేత్రస్థాయి సైనికులుగా నిలుస్తున్నారు. వారి సేవల వల్లే పథకం లక్ష్యాలు గ్రామస్థులకు చేరువవుతూ గ్రామీణాభివృద్ధికి బాటలు వేస్తున్నాయి.

## వార్డు సభల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

**ప్రభుత్వ కార్యక్రమాలపై, సంక్షేమ పథకాలపై అవగాహన**

**ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర**

**1, 2, 3వ డిచిజన్లలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**

**48 డివిజన్లో 4 విడతల వారిగా వార్డు సభలు..**

నల్గొండ టౌన్ మే 4,(ప్రజా జ్యోతి): నల్లగొండ నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే వార్డు సభల్లో ఆయా డివిజన్ల ప్రజలు భాగస్వాములు కావాలని



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం 1, 2, 3వ డిచిజన్లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 48 డివిజన్లో 4 విడతల వారిగా వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు స్థానిక సమస్యలను గుర్తించి ప్రజల సూచనలు స్వీకరించి పౌర సేవలను మరింత మెరుగుపరచడం జరుగుతుందన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలలో చెత్త వేయకూడదని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలకు సహకరించాలని ప్రజలకు సూచించారు. అలాగే తాగునీటిని మరిగించి తాగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వార్డు సభలలో ప్రజల నుండి తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీలు, వీధి దీపాలు, రహదారులు, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై వినతులు, సూచనలు స్వీకరించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.నగర ప్రజలందరూ తమ డివిజన్లలో నిర్వహించే వార్డు సభలకు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి చెత, పొడి చెత్త, శానిటరీ చెత్త అలాగే ప్రత్యేక సంరక్షణ చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను మూలం వద్దనే వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణంతో పాటు వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ సాధ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కార్పోరేటర్లు,వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఓరుగంటి ప్రభాకర్

కోదాడ టౌన్, జూన్ 4 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్



చైర్మన్‌గా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన సీనియర్ నాయకుడు ఓరుగంటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్ర కమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ నియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, జిల్లా మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు, మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మూగబోయిన హక్కుల గొంతుక...!

**మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు మృతి**

**నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు**

మిర్యాలగూడ, జూన్ 04( ప్రజాజ్యోతి ): ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన గురువుగా... స్వేచ్ఛ,





సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవ హక్కుల కోసం జీవితమంతా పోరాడిన హక్కుల నేత,ప్రజాస్వామిక గొంతుక సుబ్బారావు సార్ గా సుపరిచితులైన పొన్నూరు సుబ్బారావు (92) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. 1956 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని అమరావతిలో జన్మించిన సుబ్బారావు 1956లో మిర్యాలగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా నియామకమై 1971లో ఇంగ్లీష్ లెక్చరర్ గా ప్రమోషన్ పొందారు. కాంగ్రెస్ కురువృద్ధులు కుందూరు జానారెడ్డి లాంటి ఎందరికో విద్యాభ్యాసం చేసిన సుబ్బారావు 1982లో స్వచ్ఛందంగా పదవీ విరమణ పొంది, చైతన్య



పాఠశాల పేరిట విద్యాబోధన చేపట్టారు. భౌతిక హేతువాద దృక్పథంతో, మార్క్ లిస్ట్ భావజాలంతో మిర్యాలగూడ ప్రాంతంలో ప్రజాస్వామిక ఉద్యమంలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి అందరికీ సుబ్బారావు సార్ గా సుపరిచితుడయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకుడిగా, అనంతరం 2005 నుండి మానవ హక్కుల పోరాటంలో కొనసాగుతూ ఆజమ్ అలీ, బాలగోపాల్ ల సారధ్యంలో రెండున్నర దశాబ్దాలుగా పౌరహక్కుల, మానవ హక్కుల వేదికలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రజల పక్షాన హక్కుల గొంతుకగా నిలబడి అనేక సమస్యలపై పోరాడి తన గొంతుకను వినిపించిన ఘనత సుబ్బారావు ది.

**ఆయన మరణంతో హక్కుల గొంతుక మూగబోయినట్లు అయింది**

**ప్రముఖుల పరామర్శ :-**

పట్టణంలోని శాంతినగర్ లోని ఆయన నివాసంలో ఉంచిన మానవ హక్కుల వేదిక నాయకుడు సుబ్బారావు పార్థివ దేహాన్ని ప్రభుత్వ చీఫ్ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ప్రముఖ కవి వరవరరావు, ప్రజాకవి, గాయకుడు గోరటి వెంకన్న, మానవ హక్కులనేత జీవన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సిడి రవికుమార్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మానవ హక్కుల వేదిక నాయకులు గురవయ్య, మోహన్, విద్యావంతుల వేదిక నాయకుడు అంబటి నాగయ్య, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, మరో గ్రంథాలయ ఉద్యమనేత కస్తూరి ప్రభాకర్, ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో ఉన్న తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఫోన్ లో సుబ్బారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సిరికొండ గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 4
సిరికొండ మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో నిర్వహించిన



ప్రత్యేక సమావేశంలో గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీడీసీ సభ్యులుగా అంగూరి రాజ గణేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులుగా చేపూరి రాజేందర్ గౌడ్, కోశాధికారిగా బోల్గం శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా రామస్వామి గౌడ్, కార్యదర్శిగా, పెంటయ్య గౌడ్, సలహాదారులుగా లక్ష్మీనారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, పెద్ద రాజు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వి డి సి సభ్యులు రాజా గణేష్ గౌడ్, అధ్యక్షులు రాజేంద్ర్ గౌడ్ లు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, చేపూర్ రాజా గౌడ్, రాములు గౌడ్, గౌడ, హనుమ గౌడ్, హరీష్ గౌడ్, రాకేష్ గౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతార దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను అవమాన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కోటగిరి ,జూన్ 4 ,ప్రజా జ్యోతి
బాన్సువాడ నియోజకవర్గంలోని వారిని మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను అవమానపరిచినందుకు బిజెపి నాయకులు రుద్రూర్ పోలీస్ స్టేషన్లో, కోటగిరి పోలీస్ స్టేషన్



లో వినయ్ పత్రం సమర్పించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి కోరారు. వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి ఇండియన్ ఫ్లాగ్ రూపంలో కేకును తయారుచేసి మ దేశ జాతీయ జెండాను అవమాన పరుస్తూ కేక ను కట్ చేయడం జరిగింది అని దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా చేసిన కూడా జాతీయ జెండాని పార్టీ జెండాగా వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో వాళ్లు వాట్సాప్ లో పోస్టులు పెట్టుకొని దేశాన్ని పేర్లను చేయడం దేశం పౌరులందరికీ బాధను కలిగించింది దేశద్రోహానికి పాల్పడ్డ వీరిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు ఎవరు చేయకుండా చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 4:
డిచ్ పల్లి మండలం నాగపూర్ గెట్ చౌరస్తా జాతీయ రహదారి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు... నాగపూర్ చౌరస్తా వద్ద 44వ జాతీయ రహదారిపై బైక్ కారును వెనుకనుంచి



ఢీకొనడంతో బైక్ అదుపు తప్పి పడిపోగా వెనకనుండి వేగంగా వస్తున్న కంటెనెర్ బైక్ పై నుండి వెళ్లడంతో ఇద్దరు అక్కడిక్కడే మృతచెందరు. కామారెడ్డి నుండి ఆర్మూర్ వెళ్తుండగా చోటుచేసుకుంది.. మృతి చెందిన జక్రాన్ పల్లి మండలం లోని ఇంద్రనగర్ కు చెందిన నవీన్, నానీ గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ, జూన్ 4 (ప్రజా జ్యోతి):
బాన్సువాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన



గంగాధర్‌ను పట్టణ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కమిషనర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు యండి. దావూద్ మరియు మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మాజీద్ (ముజ్జు) నూతన కమిషనర్ గంగాధర్‌ను కలుసుకుని పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు గంగాధర్‌కు అభినందనలు తెలియజేస్తూ, బాన్సువాడ పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. నూతన బాధ్యతలు స్వీకరించిన గంగాధర్‌కు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## చంద్రాన్ పల్లి గ్రామసభలో వర్షాకాల సన్నదాతపై అవగాహన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సర్పంచ్ రఘు

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 4
ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో గ్రామ సభకు ఎంపీడీవో అనంతరావు ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై సూచనలు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రఘు పంచాయతీ కార్యదర్శి సెక్రటరీ జిపిఓ గ్రామ ప్రజలు సంక్షేమం లో వర్షకాల సన్నదాత సురక్షిత తాగునీరు సరఫరా ఘన వ్యర్థాల నివారణ జల సంరక్షణ మన సంరక్షణ మన మహోత్సవం కార్యక్రమం వరద నివారణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాగా మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిపై పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచడం వర్షాకాలంలో



ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు గ్రామసభ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సూచనలను అధికారులు నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధి పరిశుభ్రత జల సంరక్షణ అంశాలపై నిర్వహించిన ఈ గ్రామసభ ప్రజల్లో చైతన్యం కలిగించేలా విజయవంతంగా సాగింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి) జూన్ 4
మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



గురువారం పరామర్శించారు. మండలంలోని శ్రీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వినోద్ సోదరుడు ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**పాల్దా గ్రామంలో ఎమ్మెల్యే పరామర్శలు:**
రూరల్ మండలంలోని పాల్దా గ్రామానికి చెందిన గోనె లచ్చన్న సోదరుడు ఇటీవల పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కంకల్లా రమేష్ కు మాతృవియోగం



కలుగగా.. వారి నివాసానికి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృతపూర్ గంగాధర్, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, మోహన్, శ్యాంసన్, ధర్మాగౌడ్, మోహన్, పాల్దా గ్రామ సర్పంచ్ ప్రభాకర్, జనార్దన్ ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భూ కబ్జాకు కొందరు ప్రయత్నం

### పోలీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం శూన్యం..
### బోరు మోటర్ నుండి కరెంటు వైర్ ను కత్తిరించి బెదిరింపులు

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 4:
ఇందల్వాయి మండల కేంద్రంలోని దేవి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎత్తుతాండ పరిధిలో సర్వేనెంబర్ 783/అ లో సుమారు 26 గుంటల భూమి బాదావత్ బాల్



సింగ్ పేరుపై ఉన్నప్పటికీ సొంత బాల్ సింగ్ తమ్ముళ్లు రాజు నాయక్, మోతిలాల్ నాయక్ ఇద్దరు కలిసి తమ భూమిని అక్రమంగా అక్రమించుకోవాలని తమకు ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ కలెక్షన్ అక్రమంగా తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాదావత్ కళా గురువారం పత్రిక విలేకరులకు బోరుణ రోజుస్తూ తెలిపింది, ఈ మేరకు ఆమె ఎత్తు తండాలోని తన వ్యవసాయ క్షేత్రం వద్ద వివరాలను వెల్లడించారు, మే 17 2014 లోనే తాండా పెద్దమనుషుల సమక్షంలో ఒప్పందం జరిగినప్పటికీ తీరా ఇప్పుడు ఒప్పందాన్ని అతిక్రమిస్తూ



మమ్మల్ని చంపుతానని బెదిరిస్తూ అక్రమ కబ్జాకు పాల ్పడుతున్నార ని ఆరోపించారు, ఈ విషయమై గతంలో ఎస్సైగా పనిచేసిన సందీప్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు, పోలీస్ స్టేషన్ వెళ్లిన ప్రతిసారి ఫోన్ నెంబర్ తీసుకోవడం పిలిపిస్తామని చెప్పడం తప్పపోలీసులు ఫోన్ చేసి పిలిచింది లేదు సంబంధం లేనట్టుగా పోలీసులు వివరిస్తున్నారని ఆమె అన్నారు అనిపిస్తామని చెప్పి పంపడం తప్ప తమకు ఎలాంటి న్యాయం చేయలేదని ఆమె ఆరోపించారు, తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్రమ కబ్జాకు పాల్పడుతున్న రాజు నాయక్ తో పాటు మోతీలాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు..

## అన్నారం, అర్గొండ గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు

కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):
రాజంపేట మండల పరిధిలోని అన్నారం, అర్గొండ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఈ సమావేశాల్లో విస్తృతంగా చర్చించారు. అర్గొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) చందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలో ఉన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, ఆరోగ్య సేవలు తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను గ్రామ సభల ద్వారా తెలుసుకొని వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలు రూపొందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామ సభల్లో ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభలు ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు వేదికగా నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా భరద్వాజ్ బాధ్యతల స్వీకారం

కామారెడ్డి రూరల్, జూన్ 4 (ప్రజాజ్యోతి):
కామారెడ్డి మండల పరిధిలోని షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీకి నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భరద్వాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గాంధారి మండలంలోని సీతయి పల్లి గ్రామ పంచాయతీ నుంచి బదిలీపై వచ్చిన ఆయన నేడు అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యదర్శికి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. భరద్వాజ్ గతంలో సీతయి పల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తూ పరిపాలన, పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని



పలువురు పేర్కొన్నారు. అదే సేవా దృక్పథంతో షబ్దిపూర్ తండా గ్రామ అభివృద్ధికి కూడా కృషి చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, వీధి దీపాల నిర్వహణ, హరితహారం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ప్రజలకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటానని, ప్రజల సమస్యలను వినేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా నూతన కార్యదర్శికి తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావడంతో పాటు ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. షబ్దిపూర్ తండా గ్రామ పంచాయతీకి నూతన కార్యదర్శిగా భరద్వాజ్ బాధ్యతలు చేపట్టడంతో గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఉచిత రక్త పరీక్షల కార్యక్రమం ప్రారంభం

కామారెడ్డి ప్రతినిధి జూన్ 04. (ప్రజాజ్యోతి)
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బిక్నూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా





సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి, మహిళలకు నిర్వహిస్తున్న రక్త పరీక్షల తీరును పరిశీలించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తహీనత వంటి సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్, సర్పంచ్ చైర్మెన్, తహసీల్దార్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, ఏడిఎల్ డిఆర్డిఓ విజయలక్ష్మి , మండల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనురాధ

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 4: ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడంతో మనుషులతో పాటు వన్యప్రాణులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, సమస్త ప్రాణికోటి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కట్టుబడి చెట్లను నాటాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనురాధ పిలుపునిచ్చారు. గురువారం జెడ్పీహెచ్ఎస్



నారాయణఖేడ్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని, చెట్ల పెంపకం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మన్మధ్ కిషోర్, ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రశేఖర్ ఆచార్య, దేవ్‌సింగ్, గురునాథ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కృష్ణ గౌడ్, సంజీవ్, వనజ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ వ్యాపార లైసెన్సుల సమస్యకు పరిష్కారం

### దరఖాస్తు చేసుకోవాలని వ్యాపారులకు పురపాలక సంఘం సూచన

అందోల్, జూన్ 4 (ప్రజాజ్యోతి): అందోల్–జోగిపేట పురపాలక సంఘం పరిధిలోని వృత్తి, వ్యాపార సంస్థల లైసెన్సుల నమోదులో తలెత్తిన డబుల్ ఎంట్రీల సమస్యను పరిష్కరించేం




దుకు పురపాలక సంఘం చర్యలు చేపట్టింది. ఒకే వ్యాపారం లేదా వృత్తికి సంబంధించి రెండు లైసెన్సులు నమోదైన వారు పురపాలక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత లైసెన్సుల వివరాలను వెరిఫై చేసిన అనంతరం డబుల్‌గా నమోదైన లైసెన్సుల్లో ఒకదానిని తొలగించే ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు. దీంతో వ్యాపారులపై అనవసర భారం తగ్గడంతో పాటు పురపాలక రికార్డులు కూడా కచ్చితత్వాన్ని సంతరించుకుంటాయని అధికారులు భావిస్తున్నారు. పురపాలక పరిధిలోని వ్యాపారులు తమ లైసెన్సుల వివరాలను ఒకసారి పరిశీలించుకుని, ఒకటి కంటే ఎక్కువ లైసెన్సులు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పురపాలక కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా లైసెన్సుల నిర్వహణలో పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు.

## రైతాంగానికి రాయితీపై పచ్చిరొట్టె విత్తనాలు, జిప్సం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) వానాకాలం సాగు నేపథ్యంలో మండలంలోని రైతాంగానికి రాయితీపై పచ్చిరొట్టె విత్తనాలు, జిప్సం అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారిణి దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. జనుము 40 కిలోల బస్తా ధర 3,110 కాగా, జీలుగ 30 కిలోల బస్తా ధర 2,452లుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతాయని, కావలసిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, గుర్తింపు కార్డుతో వచ్చి కొనుగోలు చేయవచ్చని సూచించారు. భూసార పెంపునకు మేలుచేసే జిప్సంపై ఏకంగా 90 శాతం భారీ రాయితీ కల్పిస్తున్నట్లు ఏఓ తెలిపారు. మెట్రిక్ టన్ను జిప్సం ధర 534 మాత్రమేనని, ఎకరానికి అర టన్ను చొప్పున వాడుకోవచ్చని వివరించారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ రక్షణ

### డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి పృథ్వి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి): వన సంరక్షణ, విస్తృతంగా మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని



కాపాడుకోగలమని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి పృథ్వి ఉద్ఘాటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మితిమీరిన కాలుష్యం కారణంగా వాతావరణ సమతుల్యత లోపించి, భానుడి భగభగలు, అకాల వర్షాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సంపదను రక్షించి భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ శివకుమార్, అటవీ శాఖ అధికారులు సాయిరాం, రాజమణి, ఎన్ఎస్ఎస్ అధికారులు సురేష్ కుమార్, అధ్యాపకులు హేమంత్ కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు టైలరింగ్ శిక్షణే మార్గం

### నేరడిగుంట శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ సాయి కిరణ్

అందోల్, జూన్ 4 (ప్రజాజ్యోతి): గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో నేరడిగుంట గ్రామంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రం మహిళల్లో కొత్త ఆశలను నింపుతోంది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సాయి కిరణ్ గురువారం శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న మహిళలతో మమేకమయ్యారు. టైలరింగ్, కుట్లు, అల్లికల విభాగాల్లో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడిన సర్పంచ్, వారు నేర్చుకుంటున్న నైపుణ్యాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. మహిళలు తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఇటువంటి నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా కుటుంబ ఆదాయానికి తోడ్పడటమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని ఆయన సూచించారు.
ప్రత్యేకించి యువతులు, గృహిణులు ముందుకు వచ్చి టైలరింగ్ వంటి ఉపాధి ప్రధానమైన కోర్సుల్లో చేరాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, చేతివృత్తులను నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆత్మవిశ్వాసంతో పాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా సాధించగలరని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది అని, ప్రతి మహిళ తన ప్రతిభను వెలికితీసుకొని సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని మరింత మంది మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు



కావాలని కోరారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, శిక్షణ పొందుతున్న మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సాధికారత దిశగా నేరడిగుంటలో జరుగుతున్న ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి

### గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో కలిసి అధికారుల కార్యాచరణ

### చెత్త నిర్వహణ నుంచి విద్యాభివృద్ధి వరకు కీలక అంశాలపై చర్చ

### గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్

తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 04: తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రజా





పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ మధు ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తడి–పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, సేంద్రియ ఎరువుల తయారీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని సూచించారు. అలాగే గ్రామానికి ప్రీ–ప్రైమరీ పాఠశాల మంజూరుకావడం శుభపరిణామమని పేర్కొంటూ, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు కృష్ణ, తిరుపతి, కృష్ణ ముదిరాజ్, వేణు, రేఖ, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఆశా వర్కర్ ఇందిరా, మేకిన్ యువత, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడపగడపకు బడిబాట - బంగారు భవిష్యత్తుకు బాట

### ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచుతున్న అద్భుత ఫలితాలు: ప్రభుత్వ బడే మీ పిల్లల భవిష్యత్తు

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 04: వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన





లభిస్తోంది. ఎల్కపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే హరి బడిబాట కరపత్రాలను అధికారికంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా అయన హరి మాట్లాడుతూ, వెల్దుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 రకాల విద్యా కిట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలకు పంపించే బదులు, అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, విద్యార్థి కేంద్రిత బోధన అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రతి విద్యార్థి విద్యా, వ్యక్తిత్వ వికాసానికి తమ పాఠశాల కట్టుబడి ఉందని తెలిపారు.
గ్రామసభలో పాల్గొన్న తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, సర్పంచ్ కాణికే పావని శివలింగం, ఉపసర్పంచ్ ఎంచర్ల పవన్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వీరేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ధర్మాజీపేట రైతులు ధాన్యాన్ని కలెక్టర్ చెప్పిన రైస్ మిల్లులకు తరలించాలి

### 9వ వార్డ్ కౌన్సిలర్ వనం రమేష్

దుబ్బాక ప్రతినిధి, జూన్ 04 ( ప్రజా జ్యోతి): దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట (బీరప్ప ఏరియా) 9వ వార్డులో ఉన్న ఐకేపీ మెప్మా వద్ద కొనుగోలు కేంద్రంలో మిగిలిపోయిన వరి ధాన్యం సుమారు 3000 వెల బ్యాగుల వరకు ఉంటుందని, వర్షం వస్తే బస్తాలకు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వీటిని రైస్ మిల్లులకు తరలించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మాజీపేట 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతికి



రాతపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వనం రమేష్ గురువారం మీడియాతో మాట్లాడుతూ... తాను చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ వెంటనే స్పందించి డిఎస్ఓ కు ధాన్యం తరలించేందుకు రైస్ మిల్లులను గుర్తించి ఐకేపీ నిర్వాహకులకు, రైస్ మిల్లులకు ఉత్తర్వులు అందజేయాలని సూచించారని పేర్కొన్నారు. కలెక్టర్ సూచనల మేరకు డిఎస్ఓ గురువారం ధర్మాజీపేట ఐకేపీ కేంద్రం నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. మిరుదొడ్డి మండలంలోని రెండు రైస్ మిల్లులకు, అక్బర్ పేట భూంపల్లి మండలంలోని ఒక రైస్ మిల్లుకు ఒక్కో రైస్ మిల్లులో వెయ్యి క్వింటాళ్ల చొప్పున తరలించాలని ఉత్తర్వుల్లో డిఎస్ఓ పేర్కొన్నారని రమేష్ తెలిపారు. కలెక్టర్‌కు తాను చేసిన విజ్ఞప్తి ఫలించి ధాన్యం తరలింపు ఉత్తర్వులు వెళ్ళడం పట్ల కౌన్సిలర్ వనం రమేష్ కలెక్టర్ హైమావతి అభినందించారు. ఈ సందర్భంగా రైతులు కౌన్సిలర్ రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ వికాసానికి గ్రామసభలే దిక్సూచి

### అచ్చంపేట సర్పంచ్ నీరుడి తులశమ్మ భిక్షపతి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) గ్రామీణ వికాసానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి గ్రామసభలే దిక్సూచి అని అచ్చంపేట సర్పంచ్ నీరుడి తులశమ్మ భిక్షపతి పేర్కొన్నారు. మండల పరిధిలోని అచ్చంపేటలో గురువారం ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి



సరఫరాతో పాటు అటవీ సంరక్షణపై గ్రామస్థులతో కలిసి విస్తృతంగా చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. అనంతరం ఊరి ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని సభలో పాల్గొన్న వారంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సహాయ పక్షపాత అధికారి ఏపీఓ అంజిరెడ్డి, ఉప అటవీ క్షేత్రాధికారి సిద్ధం సింగ్, గ్రామ కార్యదర్శి శ్రావణి సింధుజ, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ప్రవీణ్, ఆంజనేయులు, కృష్ణ, లక్ష్మి , నర్సమ్మ, పార్వతమ్మ, ఏఈఓ దుర్గ ప్రసాద్, పోలీస్ సిబ్బంది మోహన్, యాదగిరి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కొండపాక మండల సర్పంచులు

కొండపాక, జూన్ 4 (ప్రజా జజ్యోతి):– తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కొండపాక మండలానికి చెందిన సర్పంచులు కలిసి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు అంక్ష రెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు వాసవి లింగారావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను



వివరించారు. వినతులను పరిశీలించిన మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, అభివృద్ధి పనుల అమలుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ సర్పంచ్ మానస సురేందర్ రావు, జప్తి నాచారం సర్పంచ్ పావని శశిధర్ రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొయ్యడ వెంకటేశం, బందారం గ్రామ సర్పంచ్ కొలుపుల గంగయ్య, ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ సర్పంచులు మంత్రికి పలు ప్రతిపాదనలు సమర్పించారు. మంత్రి సానుకూల స్పందన పట్ల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## వరి కొయ్యల మంటల్లో అన్నదాత సజీవ దహనం

- మిరుదొడ్డిలో ఘోరం
- వరి కొయ్యలు తగలబెడుతూ మంటల్లో చిక్కుకుని వ్యక్తి మృతి
- మృతుడు మద్దెల మల్లయ్యగా గుర్తింపు
- గ్రామంలో విషాదఛాయలు

మిరుదొడ్డి, జూన్ 4, (ప్రజాజ్యోతి ): సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో గురువారం ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పొలంలో వరి కొయ్యలు తగలబెడుతుండగా ప్రమాదవ



శాత్తు మంటలు అంటుకుని ఓ వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మిరుదొడ్డి గ్రామానికి చెందిన మద్దెల మల్లయ్య (61) వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఉదయం తనకు చెందిన పొలంలో కోసిన వరి పంట కొయ్యలను తగలబెడుతున్నారు. ఈ క్రమంలో గాలికి మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలను ఆర్పే ప్రయత్నంలో మల్లయ్య ప్రమాదవశాత్తు అందులో చిక్కుకుపోయాడు. స్థానికులు గమనించి మంటలను ఆర్పి, ఆయనను బయటకు తీసేలోపే తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రైతులు వరి కొయ్యలు తగలబెట్టి అన్నదాతలు ప్రాణాలు తీసుకోవద్దని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

- ఎంపీడీవో సిహెచ్ అరుంధతి
- రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామసభ
- హాజరైన సీఐ నర్సయ్య,ఏఈ జగత్ చంద్ర





**కొత్తూర్ జూన్ 04 (ప్రజా జ్యోతి) :** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీవో సిహెచ్ అరుంధతి,సీఐ నర్సయ్య,ఏఈ జగత్ చంద్ర పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి, వార్డు సభ్యులు వేదాంత చారి,మాధవి,మంద మాధవి,ఆర్బాస్,భారతమ్మ, మైబూజీ,శారద,రమాదేవి, వ్యవసాయ అధికారి సమీనా, ఏఈ మోహిన్,ఏఎన్ఎం సూపర్వైజర్ రేవతి,గ్రామస్తులు మల్లారెడ్డి,సహదేవ్,దామోదర్, మామిడి అర్జున్ రెడ్డి,దేశాల భీమయ్య,మామిడి ప్రవీణ్ రెడ్డి, మహిళా సంఘాలు, అంగన్వాడీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్సూన్ రెగెట్టాలో తెలంగాణ సెయిలర్ల హవా



**హైదరాబాద్, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** హుస్సేన్ సాగర్లో జరుగుతున్న 17వ వైఏఐ మాన్సూన్ రెగెట్టా నేషనల్ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్షిప్లో మూడో రోజు తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్–16 ఆప్టిమిస్ట్ క్లాస్లో నిల్కొండ మణి 7 పాయింట్లతో అగ్రస్థా నంలో కొనసాగుతుండగా రవికుమార్ బన్నెవోలు(13), వుట్ల నరసింహ(15) తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఇటీవల సింగపూర్ నేషనల్స్లో పాల్గొన్న నరసింహ జాతీయ చాంపియన్షిప్లో తన తొలి రేసు విజయాన్ని నమోదు చేశాడు. అండర్–16 బాలికల విభాగంలో రమీజా భాను(18) ముందంజలో ఉండగా, శృంగారి రాయ్(21), సాక్షి కుమారి(40) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. నోవీసెస్ విభాగంలో వీర్ విఘ్నేష్ అగ్రస్థానంలో మహమ్మద్ రెహ్మాన్ రెండో స్థానంలో నిలిచారు. బాలికల నోవీసెస్లో రోషిణి టాప్లో ఉంది. జూనియర్ లేజర్ బాయ్స్ విభాగంలో ప్రీత్ సివాల్(5), హృదయ్ జోషి(10), కౌనిక్ వర్ధన్(18) తొలి మూడు స్థానాల్లో ఉండగా, లేజర్ గర్ల్స్లో కాత్యాయని కౌశిక్, రమ్యశ్రీ మధ్య గోల్డ్, సిల్వర్ కోసం పోటీ కొనసాగుతోంది. 29 ఇఆర్ స్కిఫ్స్ బాయ్స్ విభాగంలో వినోద్ దండు–అరవింద్ మలోత్ జోడీ(7) అగ్రస్థానంలో ఉండగా, శరణ్య జాదవ్ శివం వాల్మీకి(9), రిజ్వాన్ మహమ్మద్–సాత్విక్ ధోకి(13) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇంటర్నేషనల్ 420 మిక్స్డ్ క్లాస్లో చంద్రలేఖ–ధనుష్ జోడీ(7) అగ్రస్థానంలో కొనసాగుతుండగా, బద్రీనాథ్–రిశ్విక(8), శిరీష–రాంచరణ్(14) జోడీలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# పద్మశ్రీ డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి ఘన సన్మానం



**హైదరాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ప్రముఖ ఆంకాలజిస్ట్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డిని గురువారం అపోలో ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు అనంతరం తనపై మరింత బాధ్యత పెరిగిందని, క్యాన్సర్ రోగ రహిత సమాజం కోసం అధునాతన చికిత్సల ద్వారా సేవలు కొనసాగిస్తానని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా క్యాన్సర్ రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి వైద్య రంగంలో విశిష్ట కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కే.జోజిరెడ్డి, ప్రొ.అక్తర్ అలీ, బల్వంత్ రెడ్డి, బి.సంపత్ కుమార్, మధుబాబు, కె.రవీందర్, విద్యాసాగర్, ఎన్.రమణ, జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో మెరుగైన అభివృద్ధి: రజిత వెంకటేష్





**పరిగి, జూన్ 04 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా పరిగి పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పనులను మరింత సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని 1వ, 9వ, 11వ తోపాటు 17వ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం ద్వారా మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు పట్టణ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని చైర్పర్సన్ అన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ కే మల్లేష్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సై మోహనకృష్ణ తోపాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అలాగే ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి





- రైతులు పంటల మార్పిడి తప్పనిసరి చేయాలి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- వర్షాకాలంలో పారిశుద్ధ్య వ్యవస్థపై నిర్లక్ష్యం చేయొద్దు
- సిరిగిరిపేట్ ప్రత్యేక అధికారి కొమురయ్య
- తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్

**తాండూరు జూన్ 4 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలలో అన్ని రకాల సమస్యలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. తాండూరు మండలం సిరిగిరిపేట, వీరారెడ్డిపల్లి, మల్కాపూర్, కరణ్ కోట్, చంద్రవంచ తదితర గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పరశురాం, పండరి, సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్, పురుషోత్తం రెడ్డి ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతులు,ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు అధికారులు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో రైతులు పంటల సాగు కోసం సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండడంతో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను తప్పకుండా పాటించాల్సి వస్తుందని చెప్పారు. అదేవిధంగా గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారుల సమన్యంతో గ్రామంలో లూసుగా ఉన్న విద్యుత్తు తీగల ను సరి చేయడం విద్యుత్తుతో అప్రమత్తంగా ఉండడం వంటివి చేయాలన్నారు. అదేవిధంగా తేడాదిలో సాగుచేసిన పంటలన్నీ కాకుండా వేరే పంటలను సాగు చేసే విధంగా ప్రణాళిక చేసుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఎదురైనా స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకునే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ పరిధిలోని కాలువలలో ఏ విధమైన చెత్తాచెదారం తగు జాగ్రత్తలు తీసుకోవడంతో వరద నీరు ప్రభావం ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ శాఖ సూచనలను రైతులు పాటించాలి.!



- రంగారెడ్డిజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి
- కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి
- రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య...
- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు
- యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి: డీసీపీ నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూన్ 4, ప్రజాజ్యోతి :** కర్ణంగూడ గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం, కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నం దున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవా లని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.

**పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం...:** వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.

**కంపోస్ట్ వ్యర్థాలను, సేంద్రియ ఎరువుగా మార్చాలి.....:** ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**రైతులకు ఎరువుల పంపిణీ సులభతరం...:** రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్కు యాప్ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.

**అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలి...:** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య...:**

కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలి... గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్–100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఏసీపి కేపీవీ రాజు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకరన్నతోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- మళ్లీ ప్రారంభమైన కొత్తూరు– కుమ్మరిగూడ బిటి రోడ్డు పనులు
- పనులను పరిశీలించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్



**కొత్తూర్ జూన్ 04 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.గురువారం కొత్తూరు మున్సిపాలిటీలో మళ్లీ కొత్తూరు టు కుమ్మరిగూడ బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటామన్నారు. ప్రధానంగా బీటీ,సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం,తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో కొత్తూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల సురేందర్,మాజీ వార్డు సభ్యుడు గోవిందు నాయక్, నరసింహ, హసేన్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్లో అంతర్ రాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్

- నిందితుడి నుండి 8 లక్షలు విలువ చేసే 4 బైకులు స్వాధీనం
- కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలించిన ఆర్జీఐఏ పోలీసులు



**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** వరుసగా బైకు దొంగతనాలు చేస్తూ ఓ అంతర్రాష్ట్ర నిందితుడు పోలీసులకు పట్టుబడ్డ ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా ఆర్టీసీ కాలనీకి చెందిన విశ్వకర్మ మోహన్ అలియాస్ ఉండేకోడే మోహన్ అనే నిందితుడు మహబూబ్నగర్ జిల్లా భగీరథ కాలనీలో నివాసం ఉంటూ కొన్ని రోజులుగా వరుసగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బైకులను చోరీ చేస్తూన్నట్లు పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యాయి. అదే క్రమంలో ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ పోయిందని బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసే భాగంలో ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాళ్ళగూడ వద్ద ఒక పక్క సమాచారంతో వాహనాల తనిఖీలు చేస్తుండగా బుల్లెట్ పై వెళ్తున్న మోహన్ కుమార్ అనే వ్యక్తిపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా బైకు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. విశ్వకర్మ మోహన్ కుమార్ అలియాస్ కొండేకోడె మోహన్ ను వద్దనుండి 4 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇతనిపై ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్లో బైకు దొంగతనం, కర్ణాటక రాష్ట్రం రాయచూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు, ఆదోని పోలీస్ స్టేషన్లో బైకు దొంగతనాలు చేసినట్లు గుర్తించి అతని వద్ద నుండి నాలుగు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తరిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ సిఐ సంజీవ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్,క్రైంటీం తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ – మైలార్దేవుపల్లి డివిజన్ భవాని కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- 2.51 కోట్ల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలన





**రాజేంద్రనగర్, జూన్ 04 (ప్రజా జ్యోతి) :** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ భవాని కాలనీలో 2.51 కోట్ల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీవాసుల సౌకర్యార్థం ప్రభుత్వం 2.51 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాగ్రత్తలు జరగకుండా త్వరితగతిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్, జిహెచ్ఎంసి అధికారులు అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించే విధంగా చూసుకోవాలన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ రాజీ పడకూడదు అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్లో అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జిల్లా మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాలు తీసుకువచ్చి అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ. నాగేందర్ గౌడ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఏసీబీ వలలో ఎఫ్ఆర్ఓ

## రూ.80 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అటవీశాఖ అధికారి

కొడిమ్యాల,జూన్ 04,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొహినుద్దీన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. బాధితుడి నుంచి రూ.80 వేల లంచం తీసుకుంటుండగా కరీంనగర్






జిల్లా ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలోని బృందం బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఏసీబీ కథనం ప్రకారం.. 120 టేకు చెట్ల నరికివేతకు అనుమతి, రవాణా పర్మిట్ జారీ కోసం తొలుత రూ.2 లక్షలు డిమాండ్ చేసిన అధికారి, ఇప్పటికే రూ.1 లక్ష తీసుకున్నట్లు గుర్తించారు. మిగిలిన మొత్తాన్ని రూ.80 వేలకు తగ్గించి స్వీకరిస్తుండగా అధికారులు రంగంలోకి దిగారు. దాడి సమయంలో అధికారి టేబుల్ డ్రాయర్‌లో ఉన్న రూ.80 వేల లంచం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# మంత్రి పదవి పైన వున్న శ్రద్ధ రైతుల మీద లేదు

## టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గుంటుక సంపత్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 4 ( ప్రజాజ్యోతి) రైయితులు పండించిన వరి ధాన్యం కళ్ళలాల్లో పోసి రెండు నెలలు దాటినా ఇంకా కొనుగోలు చేయక పోవడం విడ్డురమని తెలంగానా రక్షణ సేన పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ గుంటుకు సంపత్



అన్నారు రైయితే రాజు రైయితే దేశానికి వెన్నుముక అన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైయితులకు అన్యాయం జరుగుతుంది అని అయన అన్నారు అటు ప్రభుత్వ దోపిడీ ఇటు మిల్లార్ల దోపిడీ ఎటు చుసిన రైయితులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు వెంటనే జిల్లా లో 50%వారి ధాన్యం కల్లాల దగ్గరే వున్నాయి ఈ. ప్రాంత వేమూలవడా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారు నీ మంత్రి పదవి గురుంచి రేవంత్ రెడ్డి చుట్టూ గాంధీ భవన్ చుట్టూ తిరుగుతున్నావు కానీ రైయితు పండించిన పంట ఎండకు ఎండి వానకు తడిసి ముద్దయి తున్న పట్టించుకొని ఈ చేతకాని ప్రభుత్వమ్ వెంటనే గద్దే దిగి పోవాలి అని తెలంగానా రక్షణ సేన పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్. గుంటుకు సంపత్ డిమాండ్ చేసారు

# మూడవ విడత దోస్త్ ద్వారా డిగ్రీలో అడ్మిషన్స్ లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి.

గంభీరావుపేట జూన్ 4 (ప్రజా జ్యోతి); ఇంటర్మీడియట్ ఉత్తర్లైన విద్యార్థులు డిగ్రీ ( బిఏ. బీకాం. బీఎస్సీ, ) ప్రవేశాల కోసం దోస్త్ మూడో విడత ఆన్ లైన్ దరఖాస్తులను ఈనెల 15 వరకు సమర్పించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి తెలిపారు. నూతన భవనం,అత్యాధునిక ల్యాబ్స్, విశాలమైన క్రీడా ప్రాంగణం, నిరంతర జాబు డ్రైవ్స్, కెరీర్ మెంటరింగ్ వంటి ఆధునాతన వసతులు తమ కళాశాలలో ఉన్నాయన్నారు. అదేవిధంగా బిఎఫ్ఎస్ఐ ఏ ఈడిపి కోర్సులో చేరి అప్రెంటిస్షిప్ పొందుతూ కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగం పొందవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సహాయం కోసం కళాశాలలోనే దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ అందుబాటులో ఉందని అన్నారు.




# 26వార్డులో ఇందిరమ్మ ఛీరల పంపణి

వేములవాడ,జూన్,4:ప్రజాజ్యోతి వేములవాడపట్టణంభగవంతురావు నగర్ 26వ వార్డులో వార్డు కౌన్సిలర్ మామిళ్ల అమర్శ లక్ష్మీరాజం గురువారం రోజున యాదవ సంఘం లో



వార్డు లో ఉన్న మహిళలకు చీరల పంపిణీ చేశారు వార్డులోని ప్రజలు మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు బాగున్నాయని చీరలు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు వార్డులో సమస్యలు అన్నిటిని దగ్గరుండి పరిష్కరిస్తున్న వార్డ్ కౌన్సిలర్ ఆమర్శను అభినందించారు ఈ కార్యక్రమంలో మామిళ్ళ బాలవ్వ మారవేని భారతమ్మ ద ర పద్మ మామిండ్ల రాజవ్వ దర్ర హనుమవ్వ నామాల లక్ష్మమ్మ ఆశా వర్కర్లు మున్సిపల్ వార్డ్ అధికారులు తదితరులు పాలుగొన్నారు

# క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలం

- మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ
- కరీంనగర్‌లో 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్' ప్రారంభం

కరీంనగర్ టౌన్ జూన్ 4 (ప్రజా జ్యోతి ) దేశంలో ఐఐటీ–జేఈఈ, నీట్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న రెసోనెన్స్ విద్యాసంస్థలు జగిత్యాల్ – కరీంనగర్ రోడ్డు, ఐసీఐసీఐ బ్యాంక్ పక్కన, రేకుర్తిలో ఉన్న ఎలైట్ హోటల్ వేదికగా 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్'ను ప్రారంభించింది. మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరీంనగర్‌లో ఫౌండేషన్ కోచింగ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్న రెసోనెన్స్ విద్యా సంస్థలను అభినందించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్రమశిక్షణతో కూడిన అభ్యాసం, స్పష్టమైన అవగాహన, సరైన మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తు విజయాలకు కీలకమన్నారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే క్రమబద్ధమైన విద్యా శిక్షణ ద్వారా భవిష్యత్తు పోటీ పరీక్షలకు బలమైన పునాదిని ఏర్పరచుకోవచ్చని తెలిపారు. ఈ ఫౌండేషన్ కోర్సు ద్వారా విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, మెంటల్ ఎబిలిటీ అంశాల్లో సమగ్ర శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రారంభ దశలోనే బలమైన పట్టు సాధించడం ద్వారా విద్యార్థులు భావనాత్మక అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోగలరని చెప్పారు. దీంతో ఇంటర్ అనంతరం ఐఐటీ–జేఈఈ, నీట్ వంటి పోటీ ప్రవేశ పరీక్షలలో సులభంగా విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు నర్రా మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి రెసోనెన్స్ కట్టుబడి ఉందన్నారు. ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ప్రాథమికాంశాలను బలోపేతం చేసుకోవడానికి, ఐఐటీ–జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవడానికి సహాయపడుతుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రారంభ దశలోనే ప్రిపరేషన్ మొదలుపెట్టడం, సంపూర్ణ అవగాహనతో కూడిన అభ్యాసం, కెరీర్ ఆధారిత విద్యా ప్రణాళిక ప్రాముఖ్యతను వివరించారు. రెసోనెన్స్ విద్యాసంస్థలు,




తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ గురించి రెసోనెన్స్ అనేది ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి ఆర్కే వర్మ 2001లో రాజస్థాన్‌లోని కోటాలో స్థాపించారు. ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒక ప్రతిష్టాత్మక విద్యాసంస్థ. గత రెండు దశాబ్దాలుగా రెసోనెన్స్ 87 నగరాల్లోని 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల (1 మిలియన్) పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు, టాప్ మెడికల్ కాలేజీలలో ప్రవేశాలు పొందారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈ బలమైన వారసత్వంతో, పూర్ణచంద్రరావు నర్రా దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రెసోనెన్స్ 2018లో హైదరాబాద్‌లో ఒకే ఒక్క క్యాంపస్‌తో ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఎంపీసీ, బైపీసీ గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. ఐఐటీ–జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలకు సమగ్రమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్, ఫలితాల ఆధారిత విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిరంతర విజయాలకు, విద్యా నైపుణ్యానికి రెసోనెన్స్ విద్యాసంస్థలు ఒక చిహ్నంగా మారాయి. కేవలం ఏడు సంవత్సరాలలోనే, రెసోనెన్స్ విద్యాసంస్థలకు చెందిన 6,100 పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఎయిమ్స్, ఇతర అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారు. ఈ అద్భుతమైన విజయాల స్ఫూర్తితో, రెసోనెన్స్ ఇప్పుడు ఫౌండేషన్ సెంటర్లు, పాఠశాలలు, ఈ–లెర్నింగ్, గ్లోబల్ స్టడీస్ రంగాలలోకి విస్తరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 50 పైగా క్యాంపస్‌లతో విజయవంతంగా దూసుకుపోతోంది. అని పేర్కొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, జూన్ 4( ప్రజాజ్యోతి ) జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో జరగనున్న గ్రామసభలు, వార్డు






సభలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బుధవారం రాత్రి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామసభల నిర్వహణ, వనమహోత్సవం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల విజయవంతంపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో రాబోయే వర్షాకాలానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, వార్డు సభల్లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్లు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ నెల 9 నుంచి ప్రారంభమయ్యే వనమహోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, బౌండరీలు ఉన్న ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, డి. శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, సీపీవో రామ్ దత్త రెడ్డి, డీపీవో జగదీశ్వర్, ఇన్‌చార్జి సీఈవో పవన్ కుమార్, డీఈవో ప్రశాంత్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీఆర్డీఓ గీత, మెప్మా పీడీ స్వరూపరాణి, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడమార్కెట్,పాలకవర్గం స్టడీ టూర్

వేములవాడ,జూన్,4:ప్రజాజ్యోతి వేములవాడ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు ఆధ్వర్యం లో గురువారం రోజున కర్ణాటక



లోని జనతా గంజ్ మార్కెట్ సందర్శినారు వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం స్టడీ టూర్‌లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని సిద్ధనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న జనతాగంజ్ మార్కెట్ యార్డును సందర్శించింది

ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో అమలు చేస్తున్న ఆధునిక సౌకర్యాలు, రైతులకు కల్పిస్తున్న సేవలు, పంటల కొనుగోలు–అమ్మకాల విధానం, నిల్వ గోదాములు, తూకం వ్యవస్థ, పారదర్శక వేలం ప్రక్రియ, డిజిటల్ లావాదేవీల నిర్వహణ తదితర అంశాలను పాలకవర్గ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. జనతాగంజ్ మార్కెట్ యార్డు అధికారులు అక్కడ అమలులో ఉన్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రైతు సంక్షేమ చర్యలు, మార్కెట్ నిర్వహణ విధానాలపై పాలకవర్గ సభ్యులకు వివరించారు. రైతులకు అనుకూలంగా చేపడుతున్న చర్యలు, మార్కెట్ ఆదాయ వనరుల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై పరస్పర చర్చలు నిర్వహించారు. ఈ సందర్శన ద్వారా పొందిన అనుభవాలు, అవగాహనను వేములవాడ మార్కెట్ యార్డులో అమలు చేసి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయడం ద్వారా స్థానిక మార్కెట్ అభివృద్ధికి కొత్త ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించేందుకు ఈ స్టడీ టూర్ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రో0డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పరశురాము, ఖమ్మం గణేష్, మానుపాటి పరుశురాములు, చెరుకు శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి

## - అదనపు కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే,

కరీంనగర్ బ్యూరో, జూన్ 4( ప్రజాజ్యోతి ) జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి, ప్రతి పాఠశాల వయస్సు గల బాలబాలిక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ




మందిరంలో జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వినూత్న కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, తండాలు, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఐదేళ్లు నిండిన ప్రతి బాలబాలికను ప్రథమ తరగతిలో చేర్పించడంతో పాటు, ట్రాన్సిషన్ తరగతులైన 5వ నుంచి 6వ తరగతి, 7వ నుంచి 8వ తరగతి, 10వ తరగతి అనంతర ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, పచ్చదనం, ఆకర్షణీయమైన వాతావరణంతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు సూచించారు. విద్యార్థులకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలని, పాఠశాల ఆవరణలను రంగురంగులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. బడిబాట కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రత్యేక "బడిబాట గీతం" రూపొందించాలని కూడా ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత మాట్లాడుతూ బడిబాట కార్యక్రమ విజయవంతానికి గ్రామీణాభివృద్ధి శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ




పాఠశాలల్లో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని, విద్యాశాఖతో సమన్వయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జెడ్పి సీఈవో పవన్ కుమార్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్లు శ్రీనివాసు అశోక్ రెడ్డి శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, సీడీపీఓలు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట బీసీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మహిళపై జరిగిన హత్యాయత్నం కేసును చేదించిన పోలీసులు

## యువకుడిని రిమాండ్ కు తరలింపు

గంభీరావుపేట జూన్ 3 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ బ్లాక్ నెం.8, రూమ్ నెం.12లో నివాసం ఉంటున్న సాయబ్ గారి పుష్పలతో పక్కనే నివసిస్తున్న జంగం సుజాత కుటుంబానికి కొంతకాలంగా చిన్నచిన్న గొడవలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం సుమారు 4.00 గంటల సమయంలో ఫిల్టర్ వాటర్ బకాయిల విషయంలో ఏర్పడిన వివాదం నేపథ్యంలో జంగం సుజాత కుమారుడు జంగం బన్ని (20 సంవత్సరాలు) బాధితురాలి ఇంటికి వెళ్లి డబ్బులు అడుగగా.ఈ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, కోపోద్రిక్తుడైన జంగం బన్ని బాధితురాలిని హత్య చేయాలనే ఉద్దేశంతో ఇంటి తలుపులు మూసివేసి అక్కడ ఉన్న రొట్టెలు చేసే కోలాతో తలపై బలంగా కొట్టి, అనంతరం కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలు కావడంతో బాధితురాలు అపస్మారక స్థితిలో కి వెళ్లడంతో నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు.దాడి అనంతరం నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉండటంతో అతని తల్లి జంగం సుజాత వాటిని మరియు ఘటనలో ఉపయోగించిన కత్తిని తమ నివాసంలోని ఫ్రిజ్ వెనుక దాచిపెట్టింది. అనంతరం తన కుమారుడిని అక్కడి నుండి పారిపోవాలని సూచించింది. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బుధవారం పెద్దమ్మ స్టేజ్ సమీపంలో బస్సు కోసం వేచి ఉన్న ప్రధాన నిందితుడు జంగం బన్నిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు అని, అతని సూచన మేరకు ఘటనలో ఉపయోగించిన కోలాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జంగం సుజాతను కూడా అదుపులోకి తీసుకొని .ఈ కేసులో ప్రధాన నిందితుడు జంగం బన్నిమరియుసాక్ష్యాధారాలను దాచిపెట్టిన జంగం సుజాతలను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని, ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ లు తెలిపారు.

# భక్తుల గుండెల్లో స్థానం సంపాదించిన పూజారి

## వేములవాడలో ఘనంగా సత్కరించిన నాగయ్యపల్లి గ్రామ యువత

వేములవాడ,జూన్,4:ప్రజాజ్యోతి వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలంగా పూజారిగా, అర్చకుడిగా విశేష సేవలు అందించిన మాసం మల్లేశంను వేములవాడ పట్టణంలో గ్రామ యువత అత్యంత ఘనంగా సత్కరించింది. ఇటీవల ఆయన అర్చక బాధ్యతల నుండి పదవీ విరమణ పొందిన సందర్భంగా, గ్రామ యువకులు అందరూ ఏకమై వేములవాడ పట్టణంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, గౌరవపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు మాసం మల్లేశంను ప్రత్యేకంగా ఆహ్వానించారు.



ఆలయానికి ఆయన చేసిన నిరంతర సేవలను, భక్తుల పట్ల ఆయన చూపిన ఆదరణను ఈ సందర్భంగా గ్రామస్థులు, యువత గుర్తుచేసుకున్నారు. అనంతరం మల్లేశంకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. స్వామివారి సేవలో ఆయన చూపిన నిబద్ధతకు కృతజ్ఞతగా యువకులు ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ, నాగయ్యపల్లి శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో మాసం మల్లేశం గారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా ప్రతిరోజూ స్వామివారికి ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ, ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించారని ప్రశంసించారు. ఆయన నిష్కల్మష సేవలు, భక్తిభావం గ్రామ ప్రజలందరికీ, ముఖ్యంగా నేటి యువతరానికి ఎంతగానో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసినప్పటికీ, ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆయన చూపిన ధార్మిక మార్గంలోనే తామంతా ముందుకు సాగుతామని యువత స్పష్టం చేసింది. ఈ సన్మాన కార్యక్రమంతో భావోద్వేగానికి గురైన పూజారి మాసం మల్లేశం గ్రామ యువకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామివారిని సేవించుకునే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమని, తన సేవలను గుర్తించి ఇంతగా గౌరవించిన గ్రామ యువత ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో యువకులు, భక్తులు పాల్గొన్నారు

## సామాజిక బాధ్యత చాలా గొప్పది

**- చిన్నారులకు పలకలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి**

**- ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

టేకులపల్లి,జూన్ 4,ప్రజాజ్యోతి: సామాజిక స్పృహతో తమ వంతు ప్రయత్నంగా యువకులు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయమని, ఈనాడు ఈ బాధ్యత నుంచి చాలామంది యువత దూరంగా ఉంటున్నారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పేర్కొన్నారు.టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక తండా గ్రామంలో గురువారం ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు,




బలపాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొన్ని చిన్నారులకు పలకలు, బలపాలను పంపిణీ చేశారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు మొత్తం 6,300 మందికి ఈ పలకలను ఉచితంగా అందజేస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ రమేష్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కంపెనీలు ఉద్యోగం చేస్తూ తన వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ఇదే విధంగా కొనసాగిస్తూ ముందు ముందు పెద్ద ఎత్తున మరెన్నో కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు.ఆర్ వి బి ఎస్ అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోత్ విజయ,కార్యదర్శి భానోత్ రమేష్ లను గుమ్మడి అభినందించారు.అంతకుముందు గుమ్మడి నరసయ్యను శాలువాతో రమేష్,విజయ దంపతులు సత్కరించారు. అనంతరం మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, అంగన్వాడి టీచర్ మాలతి, ఆయా లను కూడా సొసైటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మాచారి, నాయకులు జరుపుల సుందర్, బానోతు లింగ, పంతులు, మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, గ్రామస్తులు గుగులోతు వెంకన్న, గుగులోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడు శ్యామ్‌కుమార్‌కు నివాళి

కొత్తగూడెం, జూన్ 4 ( ప్రజాజ్యోతి )
సింగరేణి ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడు జి. శ్యామ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆయన చిత్రపటానికి



ఏఐటీయూసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో తోటి డ్రైవర్లు సంయుక్తంగా సేకరించిన విరాళాలను శ్యామ్‌కుమార్ సతీమణి జి. స్రవంతి, కుమార్తెకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు కే.డబ్ల్యూ. క్రిష్టాఫర్ మాట్లాడుతూ శ్యామ్‌కుమార్ సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా ప్రైవేట్ డ్రైవర్‌గా సేవలందించడమే కాకుండా డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం జరిగిన పలు ఉద్యమాల్లో ముందుండి పోరాడారని గుర్తుచేశారు. ముఖ్యంగా 18 రోజుల సమ్మె సమయంలో డ్రైవర్ల సమస్యలపై ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కుటుంబానికి అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సహాయం కోసం పిలుపునిచ్చిన వెంటనే స్పందించి విరాళాలు అందించిన కార్పొరేట్ పరిధిలోని ప్రైవేట్ డ్రైవర్లు, మెయిన్ వర్క్‌షాప్ సింగరేణి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు జై మధుకుమార్, ఉపాధ్యక్షుడు ఏ. లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి మునీర్, నాయకులు మైబెల్లి, రాము, ఎం. చంద్రశేఖర్, సీహెచ్. శ్రీను, ఎస్. భాస్కర్, నరసింహ, రమేష్, రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు

వైరా జూన్ 4 ప్రజా జ్యోతి
వైరా మున్సిపాలిటీ పరిధిలో 6,9 వార్డుల సంయుక్త వార్డు సభ గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వారి యొక్క సమస్యలను, వినతులను ప్రజా ప్రతినిధుల సమక్షంలో అధికారులకు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు, కొత్తగా ఇండ్లు మంజూరి అర్జీలు అధికంగా వచ్చినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్రరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మేనేజర్ సుధీర్ తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పొత్తుల్లేక గెలిచే సత్తా ఉందా..?

**జలగం వెంకట్రావును ఓడిస్తే రాజకీయ సన్యాసం చేస్తాం**

**కొత్తగూడెం సీటు కోసం పార్టీని తాకట్టు పెట్టింది ఎవరు..?**

**మీడియా అటెన్షన్ కోసమే మోదీపై విమర్శలు**

**దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలి**

**కమ్యూనిస్టు రాష్ట్రాలు కనుమరుగై.. కాషాయ జెండాలు రెపరెపలాడుతున్నాయి**

**కూనంనేనికి బైరెడ్డి ఓపెన్ ఛాలెంజ్**



కొత్తగూడెం, జూన్ 4 ( ప్రజాజ్యోతి ): కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలు ఎప్పుడో రాజకీయ సన్యాసం ఇచ్చారని అలాంటి పార్టీకి చెందిన నేతలు ఇప్పుడు బీజేపీకి రాజకీయ సన్యాసం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం లక్ష్మీదేవిపల్లిలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ ఒక్క ఎమ్మెల్యే స్థానం గెలిచినా తాను రాజకీయ సన్యాసం చేస్తానంటూ కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రెండు సార్లు బూర్జువా పార్టీల మద్దతుతోనే ఎమ్మెల్యేగా గెలిచిన కూనంనేనికి బీజేపీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బీజేపీని సవాల్ చేసిన ఎన్నో పార్టీలు, నాయకులు రాజకీయంగా కనుమరుగయ్యారని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం బలహీనపడుతుండగా ఒకప్పుడు కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్న రాష్ట్రాల్లోనే నేడు బీజేపీ కాషాయ జెండాలు ఎగురుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మహాకూటమి మద్దతుతో కేవలం 1,500 ఓట్ల మెజార్టీతో గెలిచిన కూనంనేని 2014లో పోటీ చేసి ఐదో స్థానానికి పడిపోయిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి విజయం సాధించారని ఆరోపించారు. ప్రజా మద్దతుతో కాకుండా పొత్తుల రాజకీయాలతో గెలిచిన వారు బీజేపీ బలం గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. కూనంనేనికి నిజంగా ప్రజలపై విశ్వాసం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అదే ఎన్నికల్లో బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు పోటీ చేస్తారని ఆయనను ఓడించే సత్తా కూనంనేనికి ఉందా అని ప్రశ్నించారు. జలగం వెంకట్రావు బీజేపీ అభ్యర్థిగా ఓడిపోతే తాము రాజకీయ సన్యాసం చేస్తామని బహిరంగ సవాల్ విసిరారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసి ఎన్నికల అనంతరం అదే కాంగ్రెస్ మద్దతుతో మేయర్ పదవిని దక్కించుకోవడం సీపీఐ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ రోడ్లను తవ్వి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. కొత్త పైప్‌లైన్ల పేరుతో కమిషన్ల రాజకీయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్పొరేటర్లకు కనీస గౌరవం లేకుండా అన్ని పనులను ఎమ్మెల్యేనే పర్యవేక్షిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం పది అసెంబ్లీ స్థానాల్లో కూడా స్వతంత్రంగా పోటీ చేసే బలం లేని కమ్యూనిస్టు పార్టీ బీజేపీపై విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శలు చేయడం ద్వారా మీడియా అటెన్షన్ పొందడమే కూనంనేని లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, పైడిపాటి రవీందర్, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు రాపాక రమేష్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్, జిల్లా కార్యదర్శి తుంపూరి శివ, సీనియర్ నాయకుడు గుములాపురం సత్యనారాయణ, మీడియా కన్వీనర్ రామారావు, జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన స్థలంలో చెత్త డంపింగ్ కి ప్రయత్నం

**అడ్డుకున్న 16వ వార్డు కౌన్సిలర్ బలరామయ్య**

**పల్లిపాడు నుండి దిద్దుపూడి వైపు వెళ్లే రహదారి పక్కనే దుర్వాసన ఎదజల్లే వ్యర్థాలు**

వైరా జూన్ 4 ప్రజా జ్యోతి: వైరా మున్సిపల్ పరిధిలోని 16 వార్డులో కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన పల్లె దవాఖాన నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. పక్కనే ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, వినియోగంలో లేక నిరుపయోగంగా ఉన్నాయి. ఇటీవల సుమారు 80 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నారు. అంతకుముందు పక్కనే స్మశాన వాటిక నిర్మించారు. పల్లె దవాఖానికి ఎదురుగా ప్రభుత్వ పాఠశాల







ఉన్నది. దాదాపు రెండు కోట్లకు పైగా ప్రజాధనంతో ప్రభుత్వ కట్టడాలు నిర్మించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వైద్య సౌకర్యాల కోసం ప్రతి గ్రామంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పల్లె వైద్య దవాఖానాలను వేలాది కోట్లు ప్రజాదానాన్ని ఖర్చుపెట్టి నిర్మించారు. పల్లిపాడు లో నిర్మించిన పల్లెదవక్కన పూర్తయి ఆరేళ్లు గడిచిన ఇప్పటికీ ప్రారంభానికి చుకోకపోవటం సోషనీయం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడిచిపోయినప్పటికీ దవాఖాన ప్రారంభించాలన్న ఆలోచన ప్రజాప్రతినిధుల్లో రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.16వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన బలరామయ్య రోడ్డుకి లోతట్టులో ఉన్న దవాఖాన ఆవరణంలో మరవపోసి హైట్ లేపాలని మున్సిపల్ కమిషనర్ గురు లింగానికి దరఖాస్తు ఇచ్చారు. ఆయన బదిలీపై వెళ్లిపోయారు. పాలకవర్గంలో సమస్య వివరించినప్పటికీ పరిష్కారం కాలేదని బలరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గురువారం 17వ వార్డు కౌన్సిలర్ భర్త ఏడుకొండలు తన వార్డులో ఎత్తిన మురుగు చెత్త ట్రాక్టర్ లో తీసుకొచ్చి పల్లెదవక్కన ముందున్న ఖాళీ స్థలంలో డంపింగ్ చేశాడని చెప్పారు. అడ్డుకున్నప్పటికీ, లెక్కచేయకుండా ఇక్కడ చెత్త డంపు చేయమని కమిషనర్, చైర్మన్ చెప్పారని, ఏడుకొండలు చెప్పినట్టుగా, బలరామయ్య మీడియాకు వివరించారు తక్షణమే ఇక్కడ డంపింగ్ చేయాలన్న నిర్ణయాన్ని మానుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పల్లె దవాఖానాన్ని ఆధునికరించి త్వరలో ప్రారంభించాలని, ప్రజలకు వైద్య సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కాకుంటే ఈ విషయంపై త్వరలో కలెక్టర్ ని కలుస్తానని అన్నారు. విషయం తెలుసుకున్న ప్రజా జ్యోతి మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్ర రావుని వివరణ అడగ్గా డంపింగ్ విషయం తన దృష్టికి రాలేదన్నారు. కౌన్సిలర్ తో పాటు మాజీ సర్పంచ్ బక్క సైదులు, మేడ రోశయ్య, తోటపల్లి శ్రీనివాసరావు, దాసరి వెంకట్, కేసరి మాధవరెడ్డి, మాచర్ల రోశయ్య తదితరులు ఉన్నారు

## సుతారుల మధ్య పని పంచాయతీ

**పోలీస్ స్టేషన్ వద్ద సుతార్లు నిరసన**

నేలకొండపల్లి, జనవరి 4 ప్రజా జ్యోతి : సుతారి మేస్త్రిల మధ్య పని చేసే విషయంలో రెండు వర్గాల మధ్య పంచాయతీ తీవ్రంగా నడిచింది చిలికి చిలికి



గాలివానగా మారి పోలీస్ స్టేషన్ పంచాయతీ చేరింది.పోలీసులు సుతార్లపట్ల అనుచితంగా వ్యవహరించడంతో స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో వివాదం జరిగింది. ఈ నెల ఒకటో తేదీన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సుతార్ మేస్త్రిలు నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో ఒకటో తేదీన పనిచేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక సుతారి మేస్త్రిలు ఘటన స్థలానికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా పని చేయవద్దని కోదాడ సతార్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వివాదం నడిచింది. అరుపులు, కేకలు తోపులాట మధ్య కోదాడ మేస్త్రి లకు చెందిన సామాన్లను స్థానికులు తీసుకెళ్లారు.ఈ క్రమంలో చెన్నారం కు చెందిన ఇంటి యజమాని మురళి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై యూనియన్ నాయకులు అంతా పోలీస్




స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్లో కోదాడ సుతారులకు, యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తూ స్థానిక సతారీ మేస్త్రుల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారని పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నాకు దిగారు. పోలీసులుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్థానిక సుతారు మేస్త్రి లు హెచ్చరించారు. ఇదిలా ఉండగా స్థానిక సతార్ మేస్త్రి విజయ్ కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్లో మురళి పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్లో ఇరువురు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు.

## మహిళల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి

**భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి**

కొత్తగూడెం, జూన్ 4 ( ప్రజాజ్యోతి )
మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, వేధింపులను అరికట్టడంతో పాటు మహిళా హక్కుల రక్షణకు ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య




ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నా లక్ష్మీకుమారి సమాఖ్య జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, హక్కుల సాధన కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య సుదీర్ఘకాలంగా పనిచేస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయని మహిళా రక్షణ చట్టాల అమలులో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల అంశంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశం పురోగమిస్తుందని పేర్కొన్నారు. హక్కుల సాధన కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మజ, ధనలక్ష్మి, రత్నకుమారి, గోనె మని, లక్ష్మి, మంద నిర్మల, శాంతి, మేదిని లక్ష్మి, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు నిష్పక్షపాతంగా జరగాలి

**పార్టీల నుంచి బి ఎల్ ఏ లను భాగస్వామ్ చేయాలి**

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం రాజేశ్వరి**

నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి : ఎస్. ఐ. ఆర్. కార్యక్రమంలో ఓట్ల తొలగింపు నిష్పక్షపాతం గా



జరగాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం. రాజేశ్వరి సూచించారు. నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలోజరిగినా ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. రాజేశ్వరపురం లో జరిగిన సభలో ఆమె మాట్లాడారు.. పాలేరు నియోజకవర్గంలో 291 బూతుల లో అన్ని పార్టీల నుంచి బూత్ లెవెల్ ఏజెంట్లను పాల్గొనాలని సూచించారు. ఓట్ల తొలగింపు ఎలాంటి స్వార్థాలు లేకుండా నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. మరణాలు, పర్మనెంట్ షిఫ్టింగ్ అయిన వారి ఓట్లను తొలగించాలని ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికి వచ్చి బీఎల్ఓ లను సహకరించాలని కోరారు. ఓట్ల చేర్పులు మార్పుల్లో అభ్యంతరాలను తెలియజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తాసిల్దార్ పీ రాంప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు,ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్, సర్పంచ్ దండా రంగయ్య, ఉపసర్పంచ్ రాసాల నవీన్, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరు వాగుపై లో లెవెల్ వంతెన త్వరగా పూర్తి చేయాలి

### స్థానిక రైతుల డిమాండ్

వైరా జూన్ 4 ప్రజా జ్యోతి
కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలోని పగిడేరు వాగుపై నిర్మిస్తున్న లో లెవెల్ వంతెన పనులు మూడు నెలలుగా నిలిచిపోవ



దంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చేది వర్షాకాలం కావడంతో రైతులకు ఏడాది కూడా కష్టాలు తప్పేట్టు లేవు, సమర్ కాలంలోనే లో వంతెన పూర్తి కావాల్సి ఉండగా, వంతెన గుత్తేదారు కొనిజర్ల మాజీ ప్రజా ప్రతినిధి కాంగ్రెస్ నాయకుడు మధ్య వైరుధ్యం వల్ల ఈ వంతెన నిర్మాణం ఆలస్యమైందని రైతులు వాపోతున్నారు. వంతెనకు సంబంధించిన దిగువ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, అయితే కొందరి అభ్యంతరాల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని రైతులు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని రైతులు చెప్పారు. పొలాలకు పోవడానికి ఈ వంతెన మార్గంపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగించాలని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనంతుల కనకయ్య, బండి నరసయ్య, జోగు ముత్తయ్య, మల్లయ్య, రాంబాబు, వెంకటనారాయణ తదితర రైతులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను కోరారు.

## నేటినుంచి పెరిగిన ధరల ప్రకారమే రిజిస్ట్రేషన్లు

రంగారెడ్డి జూన్ 4 (ప్రజా జ్యోతి)
రాష్ట్రంలో హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాల్లో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లకు కొత్త మార్కెట్ విలువను ప్రభుత్వం ఖరారు చేసింది. పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీలు శుక్రవారం నుంచి అమలు లోకి రానున్నాయి. సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో మినిమం 20 శాతం, మాక్సిమం 50 నుంచి 70 శాతం పెరిగినట్టు సబ్ రిజిస్ట్రార్ రాంభూపాల్



తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 5 నుంచి ప్రభుత్వం సవరించిన కొత్త ధరల వర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రస్తుత మార్కెట్ విలువలు, అక్కడి వాస్తవర పరిస్థిలులు, మౌలిక సదుపాయాలు పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం మార్కెట్ విలువలను సవరించిందిన్నారు. సరూర్‌నగర్ పరిధిలో గతంలో కొన్ని ప్రాంతాల్లో గజం రూ.21,000 ఉండేదని సవరించిన తర్వాత రూ.31,500 నుంచి రూ.40,100 పెరిగిందని తెలిపారు. కమర్షియల్ ధరలో కూడా మార్పులు జరిగాయన్నారు. గతంలో రూ.50,100 ఉన్న గజనం ధర సవరించిన తర్వాత రూ.56,100 నుంచి రూ. 75,200కు పెరిగిందన్నారు. అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ ఫీటు విలువ రూ.4వేల నుంచి రూ.4,500కు, రూ.5వేలు ఉన్న ప్రాంతాల్లో రూ.5,500కు పెరిగిందని వివరించారు. శుక్రవారం నుంచి పెరిగిన ధరల ప్రకారమే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, కొనుగో లుదారులు సహకరించాలని ఆయన సూచించారు.

## రాష్ట్రంలో తగ్గని ఎండల తీవ్రత

### అంగన్‌వాడీ కేంద్రాలకు 14 వరకు సెలవులు
### 15న తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు

హైదరాబాద్ ,జూన్4(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా మే నెల ముగిసినా ఎండల తీవ్రత, వడగాల్పుల ప్రభావం ఏమాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝ వేసవి సెలవులను జూన్ 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14వ తేదీన ఆదివారం కావునా.. జూన్ 15 నుండి ఈ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయడం ప్రారంభిస్తాయి.
నిజానికి ముందస్తు ప్రణాళిక ప్రకారం జూన్ 2వ తేదీ నుంచే అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పునఃప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. అయితే, జూన్ మొదటి వారంలో కూడా ఉష్ణోగ్రతలు 40 నుండి 45 డిగ్రీల సెల్సియస్




దాటుతుండటం, మధ్యాహ్నం వేళల్లో తీవ్రమైన ఉష్ణగాలులు వీస్తుండటంతో తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. చిన్న పిల్లలు ఎండ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సైతం ఎండల తీవ్రత కారణంగా వేసవి సెలవులను పొడిగించిన సంగతి తెలిసిందే. పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాలను కూడా జూన్ 14 వరకు మూసి ఉంచాలని, విద్యాసంస్థలతో పాటే జూన్ 15న ఒకేసారి తెరవాలని ప్రభుత్వం భావిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారు 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో వారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో వారు బయటకు వస్తే వడదెబ్బ తగిలి డీహైడ్రేషన్, జ్వరం బారిన పడే అవకాశం ఉంది. అందుకే వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ప్రభుత్వం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకుంది. సెలవుల పొడిగింపు కేవలం చిన్న పిల్లల రాకకు మాత్రమే వర్తిస్తుంది. అయితే అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందే పౌష్టికాహారం పంపిణీకి ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అంగన్‌వాడీ సిబ్బందితో పాటు, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక మార్గదర్శకాలు, జీవో త్వరలోనే విడుదల కానున్నాయి.

# బ్రతుకుబండి తిరగబడింది..

- బండి వెనుక బండి కట్టి.. వలస జీవనానికి స్వస్తి పలికి..
- తిరిగి స్వరాష్టనికి పయనమైన రాజస్థానీ వలస జీవులు
- నాడు బ్రతుకుదెరువుకోసం స్వరాష్ట్రాన్ని వీడి వలసబాట
- ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో బ్రతుకుజీవనం
- ప్రతీ యేటా రాజస్థానీల వలసల బ్రతుకులే..
- రాజస్థానీల జీవనంపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం..





**ఆదిలాబాద్ జిల్లా బేల మండలం లో ప్రతి ఏట రాజస్థాన్ రాష్టం వారు వేసవి లో బ్రతుకుదెరువు కోసం కొందరు వలస వస్తారు. గురువారం తిరిగి బేల నుండి ఆదిలాబాద్ బయలుదేరుతుండగా మార్గ మధ్యలో ఒక ఎడ్ల బండి బొల్తా పడింది. పెను ప్రమాదం తప్పింది. బేల వైపు వెళుతున్న ప్రజా జ్యోతి కెమెరాకు ఈ దృశ్యం చిక్కింది.**

ఆదిలాబాద్ టౌన్, జూన్ 4(ప్రజాజ్యోతి): రాజస్థాన్ వాసులు చూడదానికి మగ వారు ఆరు అడుగులు ఎత్తు,నెత్తి పైన పత్క చుట్టుకొని , మహిళలు అయితే బంజార మాదిరిగా దుస్తువులు ధరించి, బంధువులు , స్నేహితులు ఎవరు లెక్కున్న కుటుంబం తో సహా స్వ రాష్టాన్ని విడిచి మన రాష్టానికి వస్తారు. వారి ధైర్యానికి ఎవరైనా పిద అవ్వాల్సిందే...
ప్రజా జ్యోతి వారి సంచార జీవనం గురించి వివరణ కోరగా.. వారు సమాధానం చెప్తూ మాకు ముఖ్యం గా వేసవి లో నీటి కొరత ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగులు , డబ్బు ఉన్న వారు అయితే నీటిని కొన్నుకుంట్టరాని , మాలాంటి పేద వాళ్లకు కష్టం అని, అందుకే వేసవి లో తెలంగాణ రాష్టానికి వలస వస్తామని, మేము బస్సు లో, రైలు లో కాకుండా ఎడ్ల బండి లో, ఒంటెల పైన వస్తామని, ఎడ్ల బండి లో మా పిల్లలు, మేక, గొర్రె పిల్లలను ఉంచుతామని, మేము రావడానికి కనీసం పది రోజులు అవుతుందని, అందుకే మమ్ములను తెలంగాణ వారు సంచార జీవుల అని పిలుస్తారాని అన్నారు.మాకు మా రాష్ట్రం రాజధానిలో మాకు ఇల్లు, పొలాలు అన్ని ఉన్నాయని , మాకు పశువులు మేకలు, గొర్రెలు, ఒంటెలు ఉంటాయని అవి మా పిల్లల లెక్క ప్రాణమని వాటిని జీవనోపాధి కోసం పెంచుకుంటామని కానీ వేసవి లో మా రాష్ట్రంలో నీటి కొరత, పశువుల కోసం మేత లేక పోవడం తో బతుకు దేరు కోసం ఫిబ్రవరి మాసంలో తెలంగాణకు వస్తామని , తెలంగాణలో రైతులు చాలా మంచివారని , మేము వచ్చిన ప్రతిసారి వారి పొలంలో మాకు ఆవాసం కల్పిస్తారని, మేము మా పశువులను వారి పొలంలో కట్టేసుకుని, చిన్న దేహర వేసుకొని ఉంటామని, వారి పొలంలో దూరాలలో మా పశువులను మేపుతామని, మా పశువుల యొక్క ఎరువుతోని పంటలు బాగా పండుతాయని , వాటిని ఇక్కడి రైతులకు విక్రమిస్తామని, వాటి సంపాదనతో వేసవిలో మాకు ఇక్కడ జీవనోపాధి లభిస్తుందని , మేము పిల్లలతో సహా, పశువులతో సహా ఇక్కడికి వస్తామని, పంట పొలాలలో ఉంటామని, రాత్రి వేళలో మాకు విద్యుత్ లేకున్నా ఉంటామని మాకు ఎలాంటి భయం అనేది లేదు అని, ఇక్కడి రైతులు కూడ అన్ని విషయలలో మాకు సహకరిస్తారని అన్నారు.

**దత్తు ( ప్రజా జ్యోతి)**
**ఆదిలాబాద్ టౌన్**

# వేగం పెంచండి..

మొదటిపేజీ తరువాయి..


జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. ముఖ్యమంత్రి , మంత్రుల బృందం పాలమూరు జిల్లాలోని పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఆకాశ మార్గం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా-భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాత్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది. కాగా నేడు కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు పంప్ హౌస్‌కు సీఎం చేరుకుంటారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3 హెడ్ రెగ్యులేటర్ ప్యాకేజీ-2 నార్లాపూర్ రిజర్వాయర్ ప్యాకేజీ-1 డెలివరీ సిస్టర్న్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లిఫ్ట్-1 పంప్ హౌస్‌లను పరిశీలిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం రిజర్వాయర్ పరిశీలన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కొత్తూరు హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం పీఆర్ఎల్ఐలోని కరివెన రిజర్వాయర్ ప్యాకేజీ-14, 15 పనులను పరిశీలిస్తారు. జడ్చర్ల మండలం ఉద్దండాపూర్ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడ ప్యాకేజీ 17, 18 పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.




# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

**నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు**
**రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం**
**సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు పడనున్న కత్తెర**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,జూన్4(ప్రజాజ్యోతి): మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1200 నుంచి రూ. 1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూసేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం



రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.
÷ూను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన్న ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.
÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967